తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రా॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
21 ఆగస్టు 2025
పేజీలు : 08





# నాణ్యతకు పాతర.. అవినీతి జాతర..

## ఆగమాగం చేస్తున్న తారు రోడ్డు పనులు..

- బయటపడిన సబ్ కాంట్రాక్టర్ కక్కుర్తి?
- నాణ్యతకు తిలోదకాలు..
- నాణ్యమైన మొరం పోయకుండా పొదుపుమంత్రం..
- తొలగించిన తారు ముక్కలనే మొరంగా వాడుతున్న వైనం..
- ఆదిలోనే గుంతలమయంగా మారిన రోడ్డు..
- పట్టించుకోని అధికారులు..
- కాటారం ప్రధానరహదారి దుస్థితి ఇది..

**నాణ్యతను పాతరేసీ.. అవినీతి జాతర చేసుకుంటున్నాడు ఓ సబ్ కాంట్రాక్టర్.. తారు రోడ్డు పనులను ఆగమాగం చేస్తున్నాడు.. నాణ్యమైన మొరం పోయకుండా పొదుపుమంత్రం జపిస్తున్నాడు.. మొరం కు బదులుగా తొలగించిన తారు ముక్కలను వేసి పనులు చేయిస్తూ చేతులు దులుపుకుంటున్నాడు.. రోడ్డు పనుల్లో సబ్ కాంట్రాక్టర్ కకృత్తి బహిరంగంగా కనిపిస్తున్నా, పనుల్లో నాణ్యత కొరవడినా సంబంధిత అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం పట్ల స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. ఆర్ అండ్ బి, క్వాలిటి కంట్రోల్ అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాల్సి ఉండగా అవేమి పట్టించుకోకుండా నిద్రమత్తులోనే జోగుతున్నారు.. అధికారుల పట్టింపులేనితనం కారణంగా సంబంధిత సబ్ కాంట్రాక్టర్ పనులను నాణ్యత లేకుండా నిర్వహిస్తూ చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నాడు..**

*- కాటారం/జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం నుండి గొల్లపల్లి వరకు సుమారు 7కిలోమీటర్ల బిట్టుకు తారురోడ్డు నిర్మాణానికి గాను సుమారు రూ.30కోట్లు మంజూరు అయ్యాయి. అయితే రోడ్డు పనులను ఓ కాంట్రాక్టర్ మరో సబ్ కాంట్రాక్టర్ కు అప్పగించగా రోడ్డుపనులను చేపట్టాడు. కాటారం నుండి మంథని వెళ్లే ప్రధాన రహదారిలో మార్గమధ్యంలో ఉన్న శంకరంపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని గొల్లపల్లి శివారు వరకు ఈ రోడ్డును నిర్మిస్తున్నారు. ఇందులో కొంతదూరం తారు నిర్మించగా, ఆ రోడ్డు వేసిన నెలరోజుల్లోనే గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. మిగతా చోట్ల ఇంకా రోడ్డు పనులు కొనసాగుతుండగా ఆ పనులు ఆగమాగం కొనసాగుతున్నాయి. 'వడ్డించే వాడు మనవాడైతే చాలు, ఏ బంతిలో కూర్చుంటే ఏముంది' అనే చందంగా పనులు నిర్వహిస్తున్న సబ్ కాంట్రాక్టర్, సంబంధిత అధికారులతో కుమ్మక్కై నిబంధనలను గాలికొదిలేశారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తుపిస్తున్నాయి.

రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, రోడ్డు పనులు ఆగమాగం చేయడం, నాణ్యత లేని పనులు చేపట్టడం వంటివి జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. మిగతా 12లో..





# రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ రూరల్,ఆగస్టు 20(జనం సాక్షి) : జిల్లాలో రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు సూచించారు.బుధవారం సోన్ మండల కేంద్రంలోని డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రం ఎరువులు,విత్తనాల షాపును జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ఎరువుల కొరత లేదని, యూరియా డీఏపీ వంటి ఎరువులు సరిపడా స్టాక్‌లో ఉన్నాయని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల ప్రకారం ఎరువులను వినియోగించాలని సూచించారు.ప్రతి షాపులో ఎరువుల రేటు చార్ట్ తప్పనిసరిగా ప్రదర్శించాలని నిర్వాహకులను ఆదేశించారు.ఎరువుల సరఫరాలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షణ నిరంతరం కొనసాగించాలని వ్యవసాయ,రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు ఎరువుల వినియోగంలో జాగ్రత్తలు పాటించేలా,సరైన విధానంలో వ్యవసాయం సాగించేలా అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం జిల్లా



కలెక్టర్,ఎస్పీ లు సోన్ గోదావరి పుష్కర ఘాటును పరిశీలించారు.భారీ వర్షాలతో గోదావరి నది వరద ప్రవాహాన్ని అంచనా వేస్తూ గణేష్ నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. వర్షాల కారణంగా పంట నష్టం జరిగితే వెంటనే సర్వే పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలనలో ఏఎస్పీ రాజేష్ మీనా,ఆర్డీఓ రత్న కళ్యాణి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్,తహసీల్దార్ మల్లేష్, అధికారులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేదు

- సక్రమ పంపిణీకి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలి
- జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కేటాయింపు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 20 (జనంసాక్షి): జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, యూరియా సక్రమ పంపిణీకి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులు, వ్యవసాయ అధికారులు, ఎరువుల కంపెనీల ప్రతినిధులు, డీలర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియాను జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అవసరం మేరకు కేటాయించడం జరిగిందన్నారు. యూరియా సక్రమంగా పంపిణీలో వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, ఎరువుల డీలర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. రెవెన్యూ పోలీస్ వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో సక్రమ పంపిణీ జరిగేలా చూడాలని, పంపిణీలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ముఖ్యంగా వ్యవసాయ అధికారులపై గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ఉన్న యూరియా నిల్వలను నిజాయితీగా అవసరం ఉన్న రైతులకే పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు అనవసరంగా యూరియాను నిల్వ ఉంచుకో వద్దని అవసరం ఉంటేనే యూరియాను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాల వద్ద ఎక్కువమంది రైతులు గుమ్మి గుడి ఉండకుండా ప్రణాళిక బద్ధంగా ప్రతిరోజు ప్రతి మండలంలో 3 గ్రామాల రైతులకు యూరియా అందించేలా ముందస్తుగా టోకెన్లు అందజేసి, యూరియా పంపిణీ సమయంలో మిగతా 12లో..

## యూరియా కొరత తీర్చండి అయ్యా



**కాటారం ఆగస్టు 20 (జనంసాక్షి):** కాటారం మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు యూరియా కొరకు మండల కేంద్రంలోని కే డిసిసి బ్యాంకు దగ్గర క్యూలో నిలబడ్డారు మండలంలోని వివిధ గ్రామాల రైతులు వ్యవసాయపరంగా పొలాల నాట్లు వేసి , పత్తి కొరకు వివిధ పంట కొరకు యూరియా అవసర కొరకు మహిళలు కుటుంబ సభ్యులు అందరూ వరుసలో నిలబడ్డారు. ఈ ప్రాంతానికి సరిపడా యూరియా రాకపోవడంతో ప్రజల అవసరాలు తీరిక పోవడం వలన ప్రతి రైతు యూరియా కొరకు ఎదురుచూస్తున్నారు. ఈ ప్రాంతానికి గతంలో యూరియా లభించేది కారణం ఏదైనా కావచ్చు, అవసరం యూరియా కాబట్టి రైతులు నానా అవస్థలు పడుతున్నారు . ప్రభుత్వ అధికారులు వ్యవసాయ అధికారులు ఈ ప్రాంతం యొక్క అవసరాలు తెలియచెప్పలేదా, ఎందుకు ఏర్పడిందని రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇదే విధానం కొనసాగితే పంట సరిగా రాదేమో అని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఏదేమైనా ప్రభుత్వ స్పందించి యూరియా కొరత తీర్చాలని రైతులు వేడుకుంటున్నారు.

## వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల డాక్టర్‌ను సంప్రదించాలి

- వంగర ప్రభుత్వ విద్యాధికారి రహమాన్



**భీమదేవరపల్లి:ఆగస్టు20(జనంసాక్షి):** వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల డాక్టర్ సంప్రదించాలని డాక్టర్ రహమాన్ అన్నారు. భీమదేవరపల్లి మండలంలోని కాశతుర కాలనీలో గురువారం వంగర ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వర్షాకాలం కారణంగా జ్వరాలు పెరుగుతున్న నేపథ్యంలో జ్వరంతో బాధపడుతున్న వారికి డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ రహమాన్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల ప్రాంతంలో నీరు నిలిచి ఉండకుండా చూసుకోవడం చాలా ముఖ్యంగా ఇంటి ఆవరణలో ఎక్కడైనా నీరు నిలిచి ఉంటే వాటిని తరచూ తనిఖీ చేసి శుభ్రంచేయాలి,పిల్లలను దోమ కోట్ల నుండి కాపాడటానికి దోమ తెరలు వాడటం ఉత్తమం,అవసరమైతే దోమల వల్ల వైరస్‌లు, బ్యాక్టీరియా వేగంగా పెరుగుతాయి. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, కలరా,టైఫాయిడ్ లాంటి రోగాలు ఈ కాలంలో ఎక్కువ వస్తాయి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వంగర విద్యాధికారి రహమాన్,సూపర్వైజర్ మోహన్,ఏ ఎన్ఎమ్ స్వరూప,ఆశా కార్యకర్తలు అజిత,జ్యోతి,పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ శ్రీనివాస్

**మల్హర్, ఆగస్టు 20(జనంసాక్షి):** విద్యార్థులకు మెనూ ప్రకారంగా నాణ్యమైన భోజనం అందించాలని ఎంపిడిఓ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని మల్లారం గ్రామం లోని అంగన్వాడీ సెంటర్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలుగా ఉన్న జెడ్పీహెచ్ఎస్, ఎంపిపిఎస్



పాఠశాలల్లో మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం మల్లారం హెల్త్ సబ్ సెంటర్‌ను పరిశీలించి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పంచాయతీ పరిధిలో నిరంతరం శానిటేషన్ జరిగేలా చూడాలని పంచాయతీ కార్యదర్శి చెలకల రాజు యాదవ్‌ను ఆదేశించారు.

## బలమైన దేశంగా చేయడానికి రాజీవ్ చేసిన కృషి వెలకట్టలేనిది

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి, ఆగస్టు 20 (జనంసాక్షి):** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ భారతదేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లిన దూరదృష్టి కలిగిన గొప్ప నాయకుడు ప్రపంచదేశాల్లో దేశాన్ని బలమైన దేశంగా చేయడానికి రాజీవ్ చేసిన కృషి, సేవలు మరువలేనివని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో. నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ఇతర కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కేకు కోసి వేడుకలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... దేశానికి సమాచార, సాంకేతిక రంగానికి పునాది వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. యువతకు శక్తి ఇచ్చిన నాయకుడిగా రాజీవ్ గాంధీ ఎప్పటికీ అందరికీ గుర్తుండిపోతారన్నారు. రాజీవ్ గాంధీ టెలీ కమ్యూనికేషన్, రక్షణ, వాణిజ్య, విమానయాన సంస్కరణలు ప్రవేశపెట్టా రని అన్నారు. విద్యావకాశాల సమానత్వం కోసం నేషనల్ పాలసీ ఫర్ ఎద్యుకేషన్ ను తీసుకొచ్చినట్టు గుర్తుచేశారు. యువత ప్రయోజనాలే లక్ష్యంగా ఐటీ, విద్య రంగాల్లో సంస్కరణలు తీసుకొచ్చిన రాజీవ్ గాంధీ రాజకీయాల్లో కూడా వారి



భాగస్వామ్యాన్ని పెంచేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. 61వ రాజ్యాంగ సవరణతో ఓటేసేందుకు కనీస వయసు 21 నుండి 18 ఏళ్లకు తగ్గించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని ఎమ్మెల్యే అన్నారు. 91 పార్లమెంట్ ఎన్నికల్లో 40 శాతం టికెట్లను యువతకు కేటాయించి తాను మాటలకారి కాదని, చేతల్లో చూపిస్తానని రాజీవ్ గాంధీ నిరూపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, మాజీ ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## తాటికొండలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

- పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 20 (జనంసాక్షి):** మండలంలోని తాటికొండ గ్రామంలో బుధవారం అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనం గా నిర్వహించారు. ముదిరాజ్ కులం వారు పోచమ్మ బోనాల తో పాటు పెద్దమ్మ బోనా లు కూడా చేశారు. ముదిరాజ్ కుల సంఘం వారు పెద్దమ్మ తల్లికి నదర్ బోనం చేసి దప్పు చప్పులతో ఊరేగింపుగా వెళ్లి అమ్మ వారికి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతిసంవత్సరం లాగానే బోనాల పండుగ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు మేకపోతుల బండ్లు కట్టి గ్రామంలోని వీధివీదులుగా దప్పు చప్పుల్లతో అంగరంగ వైభవంగా దేవతల దగ్గరికి వెళ్లి మొక్కులు చెల్లించు కున్నారు యాదవ, ముదిరాజ్, గౌడ్, పద్మశాలి, ఎస్సీ, ఎస్టీలు, మంగలి కులస్తు లందరూ బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనా లు ఎత్తుకొని దప్పుల చప్పులతో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా వెళ్లి బోనాలు చెల్లించుకున్నారు. తాము కోరిన కోరికలు నెరవేరాలని అమ్మ వారిని వేడుకుని కొబ్బరికాయలు కొట్టి





మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ చల్ల ఉమా సుధీర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి దంపతులు పోచమ్మ తల్లికి బోనం చెల్లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరడం జరిగిందన్నారు. అన్ని కుల సంఘాల సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ఓసీ త్రీ మట్టిని ఉంచితంగా అందించాలి

- బీజేపీ మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు

**గణపురం, ఆగస్టు 20( జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఓసీ త్రీ మట్టిని ఉంచితంగా అందించాలి బీజేపీ మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్ కు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ గణపురం మండలంలోని వివిధ గ్రామ పంచా యతీల్లో అర్హులైన లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకుంటున్నారని, అయితే గృహ నిర్మాణంకు మట్టి తప్పనిసరి అవసరం ఏర్పడుతుంది, కానీ ఆయా గ్రామ పంచా యతీల్లో మట్టి లభ్యత లేకపోవడం, ఉన్న ప్రాంతంలో మట్టి తీసేందుకు ఇరిగేషన్, రెవెన్యూ శాఖ నుండి అనుమతి లేకపోవడంతో ఇంటి నిర్మాణ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. మండలంలోని 17 గ్రామప ంచాయి తీల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి లబ్ధిదారులకు ఆయా గ్రామ పరిధిలో మట్టి లభ్యత లేదనందున సింగరేణి ఓసీత్రీ మట్టిని సింగరేణి అధికారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇప్పించాలని



ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయ కులు సోమ దామోదర్, దుగ్గిశెట్టి పున్నమి చందర్,మహిళా నాయకురాలు బొల్లం అరుణ, మండల ప్రధాన కార్యదర్శి చెలిమల ప్రవీణ్, కోశాధికారి వద్దం రాజశేఖర్, దూడ పాక సతీష్, రేపాక సంతోష్ ,బిల్లా దేవేందర్, భూక్య హరిలాల్,పాల్గొన్నారు.

## ఆర్చ్ గేట్ నిర్మాణం అలసత్వంపై కలెక్టర్ ఆగ్రహం

**కాళేశ్వరం, ఆగస్టు 21, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో గోదావరి ఘాట్ వద్ద ఆర్చ్ నిర్మాణంలో అలసత్వం ప్రదర్శించిన దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కాళేశ్వరంలో వరద ఉధృతి పరిశీలనకు వచ్చిన కలెక్టర్ ఘాట్ వద్ద ఆర్చ్ నిర్మాణ పనులను పరిశీలించారు. దేవాదాయ శాఖ ఏ ఈ అశోక్ ను నిర్మాణంలో ఎందుకు జాప్యం జరుగుతుందని ప్రశ్నించారు. సరస్వతి పుష్కరాల సమయం నుండి ఇదే పరిస్థితి కొనసాగుతుంటే ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేయలేకపోయారని అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు పూర్తి చేయమంటే వర్షాలు వస్తున్నాయని కారణాలు చెప్పడం సరికాదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యం దృష్ట్యా నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేసి, అవసర మైన మరమ్మత్తులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలసత్వం ప్రదర్శించే



అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బిఆర్ఎస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారు

- **సహాయం చేయడం చేతకాదు, చేసిన వారిపై చిల్లర విమర్శలా**

**కాళేశ్వరం , ఆగస్టు 21, (జనంసాక్షి):** 2020 జూలై రెండున మేడిగడ్డ ప్రాజెక్ట్ గేట్లు తెరవడం వల్ల లెంకలగడ్డ కి చెందిన ముగ్గురు విద్యార్థులు నీట మునిగి చనిపోతే అప్పటి అధికార బి ఆర్ ఎస్ ప్రభుత్వం కనీసం రూపాయి సహాయం కూడా చేయలేదని సహాయం చేయని చేతకాని దద్దమ్మలు ఇటీవల అంబటి పల్లిలో ఈతకు వెళ్లి చనిపోయిన విద్యార్థులకు సహాయం చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారని భూపాలపల్లి జిల్లా మహాదే వపూర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకరి రాజబాబు విమర్శిం చారు. ఆరోజు లెంకలగడ్డ విద్యార్థుల సహాయక చర్యలలో బి ఆర్ ఎస్ నాయక ులు పాల్గొన లేదు అని కనీసం ఆ కుటుంబాలని పరామర్శించని మీరు శ్రీధర్ బాబు పై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారా అని ప్రశ్నించా రు.ఆరోజు విద్యార్థుల కుటుంబాలను ఆనాటి ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించి అండగా నిలబడ్డారు అని ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం చేసింది కూడా శ్రీధర్ బాబు అని అన్నారు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో కనీసం పార్టీ పరంగా కానీ, స్థానిక జడ్పీ చెర్మన్ హొదాలో కానీ ఆ కుటుంబా లకు చిల్లి గవ్వ సహాయం చేయని నాయకుడు పుట్ట మధు అని ఎద్దేవా చేశారు.ఇటీవల మేడిగడ్డ లో ఈతకు వెళ్లి అంబటిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు నీట మునిగి చనిపోతే, ఢిల్లీ పర్యటన రద్దు చేసుకొని ఆ కుటుం బాలని పరామర్శించి ప్రభుత్వపరంగా లక్ష రూపాయల ఎక్స్గ్రేషియా ,వారికి ఇందిరమ్మ ఇల్లు, అలాగే చనిపోయిన కుటుంబాలకు శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు స్థానిక



నాయకుడు, మాజీ సర్పంచ్ ఏరవెల్లి విలాస్ రావుగ ప్రతీ కుటుంబానికి 10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిం ది అన్నారు. విద్యార్థుల శవాలపై రాజకీయం చేయడానికి మహాదేవపూర్ ప్రభుత్వ హాస్పిట ల్ కి వచ్చి అక్కడ మీడియా సమావేశం పెట్టి ముఖం చాటేసుకొనిపోయిన బి ఆర్ ఎస్ నాయకుడు పుట్ట మధు అని అన్నారు.కనీసం సొంత కార్యకర్తలకి కూడా రూపాయి సహాయం చేయనీ వారు మా నాయకుడిపై విమర్శలు చేయడం తగదు అన్నారు.మీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో కాళేశ్వరం నుండి మెదలు పెడితే అన్నారం,సూరారం లో ఎంతో మంది గోదావరిలో మునిగితె ఎవరికైనా ఒక్క రూపాయి నష్టపరిహారం ఇప్పించారా అని ప్రశ్నిం చారు.ఇకనైనా చిల్లర విమర్శలు మాని మానవత్వంతో మెలగాలని బి ఆర్ ఎస్ నాయకులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయ కుడు కొండగొర్ల సంతోష్ పాల్గొన్నారు.

# పరిశోధనతో ప్రపంచ స్థాయి గుర్తింపు




**భూపాలపల్లి, ఆగస్టు 19 (జనంసాక్షి):** గోవా బిట్స్ పిలానీ క్యాంపస్లో పీహెచ్.డీ చేస్తున్న ఆయన హెూలిన్ ప్రోటీన్ పై చేసిన అధ్యయనం ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రీయ పత్రిక ఫెబ్స్ లెటర్స్ లో కవర్ ఆర్టికల్ ప్రచురితమైంది. వివరాల్లోకి వెళితే భూపాలపల్లి కృష్ణ కాలనీకి చెందిన బుర్ర మణిదీప్ గౌడ్ తన పరిశోధనతో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందాడు. గోవా బిట్స్ పిలానీ క్యాంపస్లో పీహెచ్.డీ చేస్తున్న ఆయన హెూలిన్ ప్రోటీన్ పై చేసిన అధ్యయనం ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రీయ పత్రిక ఫెబ్స్ లెటర్స్ లో కవర్ ఆర్టికల్ ప్రచురితమైంది. వైరస్ బాక్టీరియాలను ఎలా విచ్ఛిన్నం చేస్తాయో ఆయన లోతుగా అధ్యయనం చేశారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని భూపాలపల్లిలో స్థానికులు, గౌడ సంఘం నాయకులు ఘన సన్మానం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతం నుంచి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందడం యువతకు ప్రేరణ అని నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, సంఘం నాయకులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, పనుగంటి హారిక శ్రీనివాస్ గౌడ్, శ్రీపతి సదానందం గౌడ్, శ్రీపతి చంద్రమౌళి గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, పంజాల శ్రీధర్ గౌడ్, గండి చిరంజీవి గౌడ్, పెరుమాండ్ల రేవంత్ గౌడ్, శ్రీపతి కార్తీక్ గౌడ్ పాల్గొన్నారు.

# వర్షాలు, వరదలతో అప్రమత్తంగా ఉండాలి

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** వర్షాలు, వరదల నేపథ్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోరారు. బుధవారం భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో వర్షాలతో దెబ్బతిన్న పెద్ద చెరువు కట్ట, మత్తడి పారే రోడ్డు ప్రాంతాన్ని గ్రామ నాయకులు, రైతులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం భూపాలపల్లి మంజూరునగర్లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్, పీఆర్ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. కమలాపూర్ గ్రామ రైతుల కోసం గొల్లబు ద్దారం దేవాదుల ప్రాజెక్టు నుండి కమలాపూర్ సాగు నీటి పనులను త్వరిత గతిన ప్రారంభించి, పూర్తి చేసి రైతుల సాగునీటి అవసరాలను తీర్చాలన్నారు. దీంతో, పరిసర గ్రామాలైన రాంపూర్, చికెన్ పల్లి గ్రామాల రైతులకు లబ్ది కలుగుతు ందన్నారు. వర్షాల నేపథ్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతి నిధులు, నాయకులు అందుబాటులో ఉండాలని ఆయన చెప్పారు.

# ఆగస్టు 22న కాళేశ్వరంలో లక్ష పుష్పార్చన



**కాళేశ్వరం , ఆగస్టు 21 , (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం లో ఆగస్టు 22 శ్రావణ మాస చివరి శుక్రవారం సందర్భంగా ఉదయం 11 గంటలకు శు భానంద అమ్మవారి ఆలయంలో లక్ష పుష్పార్చన కార్యక్రమం,సామూహిక లలితా సహస్రనామ పారాయణం నిర్వహిం చబడును అని ఆలయ కార్య నిర్వహణ అధికారి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు .భక్తులు అందరూ లక్ష పుష్పార్చన లలితా సహస్ర నామ పారాయ ణంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆయన కోరారు.

# వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- **గణపురం పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**



**గణపురం, ఆగస్టు20 (జనంసాక్షి):** మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మొరంచ వెంబడి నీట మునిగిన వరి పొలాలను అంచనవేసి రైతులకు నష్టపరిహారం అందించాలని ఘనపురం మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచ ంద్రారెడ్డి బుధవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి పంట పూర్తిగా దెబ్బతిందని పొలాల్లో ఇసుక దిబ్బలు పెరికపోయాయని, పత్తి పంట నష్టం జరిగిందని పంట నష్టం విషయంలో ప్రభుత్వం స్పందించి వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నష్టం అంచనా వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు పూర్ణచం ద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీలో పాలకవర్గాలు లేక వర్షాల కారణంగా దోమల నివారణలో జాప్యం జరుగుతుందని అధికారులు వెంటనే స్పందించి పరిశు భ్రత చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వా న్నికోరారు.

# వరద నీటిలో జ్ఞాన దీపాల మునక



**కాళేశ్వరం , ఆగస్టు 21 , (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లో సరస్వతీ పుష్కరాలు సందర్భంగా సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటుచేసిన జ్ఞాన దీపాలు వరద నీటిలో మునిగాయి. త్రివేణి సంగమానికి గోదావరి ప్రాణహిత నదుల వరద పోటెత్తడంతో సరస్వతి ఘాటు వద్ద పుష్కరాల సందర్భంగా ఏర్పాటుచేసిన జ్ఞాన దీపాలు వరద నీటిలో మునిగాయి. అటు సాధారణ పుష్కర ఘాటు వద్ద మెట్ల పైకి వరద నీరు వచ్చి చేరి ఒడ్డున కల దుకాణాలలోకి వచ్చి చేరుతుంది. దీంతో చిరు వ్యాపారులు, దుకాణ యజమానులు తమ సామాగ్రిని తరలించుకుంటున్నారు. ఒకవైపు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ , జిల్లా అటవీ అధికారి నవీన్ రెడ్డిలు కాళేశ్వరం వద్ద వరద పరిస్థితిని సమీక్షించి అధికారులకు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. స్థానిక ఎస్సై తమాషా రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసి ప్రజలు, భక్తులు లోపలికి వెళ్లకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు మేడిగడ్డ బ్యారేజీకి 10 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుం డగా బ్యారేజీ లోని 85 గేట్లు ఎత్తి మొత్తం నీటిని అధికారులు కిందికి విడుదల చేస్తున్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**చిట్యాల ఆగస్టు 20 (జనంసాక్షి):** మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాల యువతీ యువకులకు మొట్ట మొదటిగా ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ ఓటు హక్కును కల్పించారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, చిట్యాల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, వికలాంగుల సంక్షేమ సంఘం మండ ల అధ్యక్షులు పిట్టల సాంబయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రాజ్ మహ మ్మద్ ,నాయకులు బుర్ర మల్లేష్, ఏరుకొండ గణపతి, నర్ర శివరామకృష్ణ, పుల్ల సమ్మయ్య, సరిగొమ్ముల సదయ్య, శనిగరం మొగిలి, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**చిట్యాల ఆగస్టు 20 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో పర్లపెల్లి భద్రమ్మ మృతి చెందింది. కాగా బుధవారం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ ఆమె చిత్రపటానికి పూలమా లవేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు కట్కూరి నర్సయ్య, ఆరెపెల్లి అంకూస్, బోట్ల రాజయ్య,శీలపాక రాజేందర్, గుర్రం శంకర్, గురుకుంట్ల కిరణ్, కట్కూరి, సునీల్, ఆరేపెల్లి రాజు, గుర్రం అశోక్, కట్కూరి హరీష్, ఏకు మల్లేష్, పాల్గొన్నారు.

## సీఐని కలిసిన బీజేపీ నేతలు



**గణపురం, ఆగస్టు 20 (జనంసాక్షి):** గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ రావును బుధవారం మండల బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సోమా దామోదర్, దుగ్గిశెట్టి పున్నం 9చందర్, మహిళా నాయకురాలు బొల్లం అరుణ, మండల ప్రధాన కార్యదర్శి చెలమల ప్రవీణ్, కోశాధికారి వడ్డెం రాజశేఖర్, బిల్లా దేవేందర్, రేపాక సంతోష్, భూక్యా హరిలాల్, దూడపాక సతీష్, సందీప్, దూడపాక రాజేష్ పాల్గొన్నారు.

## వినియోగదారుల సమస్యల పరిష్కారమే ధ్యేయం



**బెల్లంపల్లి, ఆగష్టు 20, (జనంసాక్షి):** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఎన్పిడీసీఎల్ టెక్నికల్ మెంబెర్ సలాంద్ర రామకృష్ణ, ఎన్పిడీసీఎల్ ఫైనాన్స్ మెంబెర్ లకావత్ కిషన్ అన్నారు. బుధవారం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నెన్నెల, కన్నెపల్లి, బిమిని, వేమనపల్లి మండలాల్లోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం వేదిక ఏర్పాటు చేశామని, విద్యుత్ సమస్యలపై ఎలాంటి పిర్యాదు ఉన్న తమ ద్రుష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. వినియోగదారులు తమ సమస్యలపై టోల్ ఫ్రీ నంబర్ ద్వారా కూడా పిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చ న్నారు. అనంతరం నాలుగు మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారుల పిర్యాదులు స్వీకరించారు. కొన్ని పిర్యాదులను తక్షణమే అక్కడిక్కడే పరిష్కరిం చారు. ఈకార్యక్రమంలో మంచిర్యాల ఎస్ఈ ఉత్తమ్, బెల్లంపల్లి డీఈ రాజన్న, బెల్లంపల్లి డివిజన్ లోని ఏడిఈలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు20,(జనంసాక్షి):** బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య చేపట్టనున్న బీసీల సత్య గ్రహ దీక్షను విజయవంతం చేయాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ వద్ద మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ..రాష్ట్ర ప్రభుత్వ ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఘర్షణ పద్ధతిలో కాకుండా ప్రత్యామ్నాయ పద్ధతి ఆలోచించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి రిజర్వేషన్లు అమలయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే అధికార కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీసీలందరూ.. సత్యాగ్రహ దీక్షకు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవ సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అప్క గజేందర్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు ఫిరోజ్, అధికార ప్రతినిధి జుట్టు వెంకటరమణ, పాల్గొన్నారు.

# పెండింగ్లో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి




**ఆగస్టు 20 (జనంసాక్షి):** పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని స్కాలర్షిప్లతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు అందరికీ ఇవ్వాలని ఈనెల 22 జరగబోయే ఫిజు దీక్షను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ అన్నారు. బుధవారం బచ్చన్నపేట మండల ప్రజాస ంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశం మండల కార్యద ర్శి దండుగల మురళి కృష్ణ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా పాల్గొని ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ ఉన్న 8 వేల కోట్లు ,స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయా లని డిమాండ్ చేసారు. పెండింగ్లో ఉన్న 8000 కోట్ల పైగా స్కాలర్షిప్ ఫీజు రియ ంబర్స్మెంట్ విడుదల చేయాలని, స్కాలర్షిప్ రాక రాష్ట్రంలో విద్యార్థులు, ప్రైవే టు యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వడ్డీ లు తెచ్చి మేం విద్యాసంస్థలను నడపలేము అని పరీక్షలు బాయ్ కాట్ చేశారు. ఇంకో పక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శి ంచి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేస్తా మన్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయం బర్స్మెం ట్ విడుదల చేయకుంటే ఎక్కడికి అక్కడ ఎమ్మెల్యే లను అడ్డుకుంటామని హెచ్చరిం చరు.నాయకులు అఖిల్,రాకేష్,నిఖిల్,కమల్,ఆనంద్ పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ విగ్రహం ధ్వసం చేసిన దుండగులను శిక్షించాలి



**తొర్రూరు, ఆగస్టు 20 (జనంసాక్షి):** మద్దిరాల మండల ఆర్యవైశ్య సంఘం సభ్యుల సర్వ సభ్య సమావేశం అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశం లో నాగర్ కర్నూలు జిల్లాలో కల్వకుర్తి లోఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని కొంత మంది సంఘ విద్రోహ శక్తులు ధ్వంసం చేయడాన్ని మద్దిరాల మండల ఆర్య వైశ్య సంఘం ఖండిస్తున్నాం అని తీర్మానం చేసినారు. ఇట్టి సంఘవిద్రోహశక్తులపై ప్రభుత్వం తగిన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.దెబ్బకు దెబ్బ పరిష్కారం కాదని,ఒక చెంప మీద కొడితే ఇంకొక చెంప చూపించాలని శాంతి యుత మార్గం లో బ్రిటిష్ వారిని దేశం నుండి వెళ్లగొట్టిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని,అలాంటి మహనీయుడు విగ్రహం ధ్వసం చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఇట్టి సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మదేవర బిక్షం బ్రహ్మదేవర శ్రీనివాస్. జిల్లా కార్యదర్శులు మహంకాళి సూర్యనారాయణ తోట సురేష్, మద్దిరాల మండలం ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు శ్రీరామ్ రామ్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఈగల లక్ష్మయ్య కోశాధికారి వంగపల్లి వెంకన్న, వంగపల్లి ఉపేందర్, మద్దిరాల మహం కాళి రమేష్ , నోముల మహేష్ మహంకాళి శ్రీనివాస్ వీరేశం ఆమంచి సతీష్ , యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మహంకాళి పాల్గొన్నారు.

# యూరియా అందించడంలో విఫలమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

- **సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్**



**బచ్చన్నపేట ఆగస్టు 20 (జనంసాక్షి):** రైతులకు సరిపడా యూరియా ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు.బుధవారం మండలంలోని గోపాల్ నగర్ లో ఉన్న సహకార సంఘాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు అనంతరం మాట్లాడుతూ కో-ఆపరేటివ్ సొసైటీ సంఘం గోదాంలో యూరియా సరిపడ పూర్తిస్థాయిలో రాక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆధార్ కార్డు ఒకరోజు ఇచ్చి మరో రోజు యూరియా తీసుకుపోవాలని నిబంధనలతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యవసాయానికి అదును దాటిపోతున్న సరిపడా యూరియా అందుబాటులో లేకపోవడం వలన రైతులు ఎద్దు వ్యవసాయం విడిచిపెట్టి యూరియా కోసం పడి గాపులు పడుతున్నారని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా యూరియాను అందించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి ఉద్యమాలు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి మిన్నలాపురం ఎల్లయ్య.రామగల అశోక్.గంగారమైన సమ్మయ్య.రాల బండి కనుక చారి పాల్గొన్నారు

# నాలుగు మీటర్ల ఎత్తు విగ్రహాల వివరాలు విద్యుత్ అధికారులకు అందించాలి

- **ఎడిఈ ఆపరేషన్ ఘనపూర్ పి రణధీర్ రెడ్డి**

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 20 (జనంసాక్షి ) :**





స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ పరిధిలోని వినాయక విగ్రహ అమ్మకందారులు, కొనుగోలుదారులు 4 మీటర్ల ఎత్తుకంటే పై ఉన్న ప్రతీ విగ్రహ వివరాలు విద్యుత్ శాఖ అధికారులకు తప్పకుండా అందించాల్సిందేనని విద్యుత్ శాఖ ఘనపూర్ ఎడిఈ పాల్వాయి రణధీర్ రెడ్డి అన్నారు. బుధవారం వారు మున్సిపల్ పరిధిలో పలు వినాయక విగ్రహాలు తయారుచేసే ప్రదేశాలను నిమజ్జన ప్రాంతాలలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉండేందు కు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని అందుకు సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలుఇస్తూ వినాయక మండపాల వివరాలు సేకరిస్తున్నామని చెప్పారు. వినాయక విగ్రహ ప్రతిష్టాపన చేసే కమిటీలు విద్యుత్ సరఫరాలో తప్పనిసరిగా అనుమతి తీసుకో వాలన్నారు. మండపాలలో అతుకులులేని సర్వీసువైర్, కేబుల్ వైర్లను వాడాలన్నారు ఎలాంటి విద్యుత్ ప్రమాదం జరగకుండా ఎంసిబిలను, స్విచ్ బోర్డులను ఉపయో గించాలన్నారు.ఎలాంటి పరిస్థితుల్లోనైనా డైరెక్ట్ సరఫ రా వాడకూడదని కోరారు. విద్యుత్ ప్రమాదం జరగ కుండా ఉండేందుకు విద్యుత్ సిబ్బంది సూచనలు పాటించాలన్నారు విగ్రహాలను మండపాలకు తరలిం చే సమయంలో తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగల ను గుర్తిస్తే సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. విద్యుత్ పరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్నా సంబంధిత విద్యుత్ సిబ్బంది దృషికి తీసుకువచ్చి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈ ఆపరేషన్ ఘనపూర్ పి శంకర్, ఏఈ శివునిపల్లి శివ కుమార్, లైన్మెన్లు వాసం శ్రీధర్, అన్వర్ పాష,సుధాకర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# సివిల్ కార్యాలయంలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** నస్పూర్ కాలనీలోని సివిల్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో సివిల్, సెక్యూరిటీ విభాగ ఉద్యోగులకు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం ముఖ్యఅతిథిగా శ్రీరాంపూర్ ఏరియా జిఎం ఎం.శ్రీనివాస్ పాల్గొనగ బుధవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సివిల్ సెక్యూరిటీ విభాగాలకు మల్టీ డిపార్ట్మె ంటల్ సమావేశము ఈ రోజు నిర్వహించడం జరగిందని,ఈ సమావే శములో సంస్థ యొక్క ప్రస్తుత పరిస్థితి,భవిష్యత్ ప్రణాళికలను ఉద్యోగులందరికీ వివరిం చడం జరుగుతు ందని,అలాగే సింగరేణి సంస్థలో సివిల్ విభాగ ఉద్యోగుల కృషి చాలా ముఖ్యమైనదని,శ్రీరాంపూర్ ఏరియాలోని క్వార్టర్స్ను నిర్మించి వాటి పరిరక్షణలో సివిల్ ఉద్యోగుల పాత్ర ముఖ్యమైనదని,అలాగే సంస్థ ఆస్తులను కాపాడడంలో సెక్యూరిటీ విభాగ ఉద్యోగులు తమవంతు కృషి చేస్తున్నారని,ఇదే స్ఫూర్తితో ముందు కూడా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మల్టీ డిపార్ట్మెంటల్ కన్వీనర్,ఎస్ఓ టు జిఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,కమిటీ సభ్యులు కే వెంకటేశ్వర్ రెడ్డి, రాజన్న,వి దేవేందర్ రెడ్డి గారు, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్,సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సత్యనారాయణ,సివిల్ ఉద్యోగులు,సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# పిఆర్టియు(టిఎస్)మహాధర్నా గోడ పత్రికల ఆవిష్కరణ

- **టిజీఓ జిల్లా అధ్యక్షులు, గూడూరు ఎస్టిఓ ఎండీ.రఫీ**




**గూడూరు,ఆగస్టు20(జనంసాక్షి):** సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ ఓపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని టిజీఓ జిల్లా అధ్యక్షులు,గూడూరు ఎస్టిఓ ఎండీ రఫీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం గూడూరు మండల కేంద్రంలో నిజెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో పిఆర్టియు(టిఎస్) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న,పెన్షన్ విద్రోహక దినాన్ని పురస్కరించుకొని మహాధర్నా గోడపత్రికలనుఆవిష్కరించినారు.ఈసందర్భంగా రఫీ మాట్లాడుతూ సిపిస్ విధానాన్ని రద్దు చేస్తూ,ఓపిఎస్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని,కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ను రద్దు చేయడంతో పాటు,ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నీటిని పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సెప్టెంబర్ 1న, ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. గోడపత్రికల ఆవిష్కరణలో ప్రాథమిక సభ్యులు, ఉపాధ్యాయ మిత్ర బృందం పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు సోనబోయిన రవిచంద్ర,ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆర్.లక్షపతి,రాష్ట్ర కార్యదర్శి పి.విజయ్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివ,పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించిన

- **జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్**



**మహబూబాబాద్ బ్యూరో,ఆగస్ట్ 20(జనంసాక్షి):** బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. రవి రాథోడ్ కేసముద్రం, ఇనుగుర్తి మండలాల పరిధిలోని కొరుకొండపల్లి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని (ఇనుగుర్తి పరిధి) ధనసరి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ( కేసముద్రం పరిధి) సందర్శించారు.ఈ సందర్శనలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆరోగ్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. ప్రత్యేకంగా ప్రస్తుత కాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులపై గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించాలని, వర్షాభావ పరిస్థితుల్లో వైద్య సిబ్బంది స్థానికంగా ఉంటూ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఎవరైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. అవసరమైతే గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ప్రతి కార్యక్రమానికి సంబంధించిన రికార్డులను సమగ్రంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు.మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో జరగాలని, సాధారణ ప్రసవాలు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగేలా పర్యవేక్షించాలన్నారు. ఎవరైనా అబార్షన్లు ప్రోత్సహిస్తే అలాంటి వారి సమాచారాన్ని ప్రభుత్వ వైద్యులకు అందించాలన్నారు.సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించాలని, పిల్లలకు వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని, అసంక్రమిత వ్యాధులైన బిపి షుగర్, క్యాన్సర్ వ్యాధులు నిర్ధారణ 30 సంవత్సరములు పైబడిన వారందరినీ పరీక్షించాలని, రెండు వారాలకు పైన దగ్గుతో బాధపడుతున్న వ్యక్తులకు తెమడ పరీక్షలు చేయాలని , టెలి మెడిసిన్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ నంబి కిషోర్, డిప్యూటీ డెమో ప్రసాద్, సిహెచ్ఓ సాజిద్, హెచ్ఈఓ లోక్య, యం ఎల్హెచ్పిలు, ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతిలేని కేబుల్ వైర్లు తొలగించండి

- **ఎన్పిడిసిఎల్ డిఈ వై రాంబాబు**



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 20 (జనంసాక్షి) :** స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలో అనుమతి లేకుం డా విద్యుత్ స్తంభాలపై అమర్చిన ఇంటర్నెట్,కేబుల్ ఆపరేటర్లు కేబుల్ వైర్లను స్వంతంగా తొలగించాలని ఎన్పీడీసీఎల్ ఘనపూర్ ఆపరేషన్ డిఈ వై రాంబాబు అన్నారు.బుధవారం ఘనపూర్ సబ్ డివిజన్ కార్యాల యం ఆవరణలో కేబుల్,ఇంటర్నెట్ ఆపరేటర్లతో సమీ క్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈ రాంబాబు ఆపరరేటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎలాంటి అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలపై చుట్టలుగా అమర్చి ప్రమాదాలకు దారిచూపుతున్న కేబుల్ వైర్లను వెంటనే తొలగించాలన్నారు లేని ఎడల పైఅధికారుల ఆదేశాలతో విద్యుత్ సిబ్బంది సహాయంతో ఎక్కడికక్కడ కేబుల్ వైర్లను కత్తిరించడం జరుగు తుందని అన్నారు. జరుగుతున్న ప్రమాదాలను దృష్టి లో ఉంచుకుని ఇంటర్నెట్,కేబుల్ ఆపరేటర్లు ఇకనైనా విద్యుత్ శాఖ అనుమతి తీసుకొని సిబ్బంది సహాయం తో కేబుల్ వైర్లను క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు.ఎక్కడ చూసినా స్థంబాలపై అడ్డగోలుగా చుట్టలు చుట్టలుగా కేబుల్ వైర్లను ఏర్పాటు చేశారని విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే సిబ్బంది స్థంభంఎక్కి సరిచెయ్యడానికి వీలులేకుండా ఉన్నాయ ని అన్నారు. ఏ కేబుల్ వైర్ ఎవరిదో కూడా తెలువకుండా ఉన్నదని తక్షణమే ఇంటర్నెట్, కేబుల్ ఆపరేటర్లు వివరాలు అందించి అనుమతి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ ఆపరేషన్ ఘనపూర్ పి రణధీర్ రెడ్డి, ఏఈ ఆపరేషన్ ఘనపూర్ పి శంకర్, సబ్ ఇంజనీ ర్ సాధన, హరిత, ఫోర్ మెన్ రాజేందర్,లైన్ మెన్లు శ్రీధర్, సదన్,సురేందర్ రెడ్డి, యుగేందర్, అన్వర్ పాష, ఏఎల్ఎం నాగరాజు,అశోక్ ఇంటర్నెట్, కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బంగారం తిరిగి అప్పగింత



**భూపాలపల్లి, ఆగస్టు 20 (జనంసాక్షి):** పోగొట్టుకున్న బంగారం తిరిగి బాధితురాలికి అప్పగింత వీరాల్లోకి వెళితే దీక్షకుంటకు చెందిన పక్కల రాజమ్మ అనే వ్యక్తి పని నిమిత్తం భూపాలపల్లి బ్యాంకుకు వస్తున్న క్రమంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఆటో దిగి చూసుకునేసరికి పర్సులో నుంచి చైను, చెవి కమ్మలు జారీ కింద పడిపోయినాయి బ్యాంకుకు వెళ్లిన తర్వాత చూసుకుంటే అవి పోయినట్లు గుర్తించి వెంటనే పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయగా సీసీ కెమెరాల ద్వారా అట్టి బంగారం దొరకబట్టి బాదితురాలకి అప్పగించడం జరిగిందని సిఐ నరేష్ కుమార్ , ఎస్సై సాంబమూర్తి తెలిపారు. అందుకోసమే ప్రతి ఒక్కరు విధిగా తమ షాపుల వద్ద లేదా కమ్యూనిటీగా ఏర్పడి సీసీ కెమెరాలు పెట్టుకోవాల్సిందిగా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.

## సీఎం కార్యాలయానికి భూనిర్వాసితుల

- **పోస్ట్ కార్డ్స్**
- **డేంజర్ జోన్ నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించండి**



**మల్హర్, ఆగస్టు 20(జనంసాక్షి):** తాడిచర్ల ఓసిపి బ్లాక్ 1 కు 500 మీటర్ల డేంజర్ జోన్ లో గత ఎనిమిది సంవత్సరాల నుంచి నివసిస్తు పొల్యూషన్ అయిన గాలి పీలుస్తూ జీవిస్తున్నామని తమ గృహాలు సేకరించి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు త్వరగతిన చర్యలు తీసుకోవాలని తాడిచర్ల, కాపురం గ్రామాల జెన్కో భూనిర్వసిత హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి ఆధ్వర్యంలో బుధవారం భూ నిర్వాసితులు పోస్ట్ కార్డుల కార్యక్రమాన్ని చేపట్టారు. 2వేల పోస్ట్ కార్డులను సిఎంఓ కార్యాలయానికి పోస్టు చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఇందారపు సరీన్, ఇందారపు సమ్మయ్య, మంతెన సమ్మయ్య, ఇందారపు సారయ్య , ఇందారపు ప్రవీణ్, ఇందారపు బృందం, ఇందారపు ప్రమీల, తుంగపల్లి లక్ష్మి, ఇందారపు స్వరూప, బందెల శ్రీను, ఇందారపు సాగర్ పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహనకు లఘు చిత్రాల ప్రదర్శన



**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 20(జనంసాక్షి):** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లోని ధర్మన్న కాలనీలో గల కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలకు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారు పంపించిన లఘు చిత్రాలను ప్రదర్శించి వారికి కొన్ని చట్టాల పైన వారికి అవగాహన కల్పించడం జరిగింది. పోక్సో చట్టం, ఉచిత న్యాయ సహాయం, మనోవర్తి, ప్రామిసరీ నోటు మొదలైన చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది.చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, ప్రభుత్వ న్యాయవాది సునీత,న్యాయవాది కాట్కూరి శ్రీనివాసరావు మొదలైన వారు పాల్గొని పిల్లలకు చట్టాలపైన అవగాహన కల్పించడం జరిగింది.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ఖానాపూర్ ఆగస్టు 20 (జనంసాక్షి):** రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మార్కెట్ యార్డ్ చౌరస్తా వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాలులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి లతోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్, రాజురా సత్యం, మాజీ వైస్ చైర్మన్ కావాలి సంతోష్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**నారంగాపూర్, ఆగస్టు 20(జనంసాక్షి) :** ఆధునిక భారత రూపకర్త ఐటి విప్లవ పితామహుడు మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81 జయంతి వేడుకలను నిర్మల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా బుదవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. ఆయన స్మరిస్తూ జజ్జికాన్ ప్రభుత్వ పిల్లల ఆస్పత్రిలో పండ్లు ఫలాలు బాలింతలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్, అధ్యక్షులు బొల్లోజి నరసయ్య, మండల ఉపాధ్యక్షులు విలాస్ రావు, స్వదేశీ పరికిపండ్ల,పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ రైతులకు అవగాహన



**ఖానాపూర్ ఆగస్టు 20 (జనంసాక్షి):** అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయిల్ ఫామ్ రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉద్యాన అధికారి ఎం.స్పందన రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం మండలంలోని రాజురా గ్రామంలోని ఆయిల్ ఫామ్ తోటల వద్ద రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వర్షాలు తగ్గాక తోటలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, భావిష్థం ఫంగిసైడ్ మందును లీటర్ నీటిలో 1బి2 గ్రాములు కలిపి స్ప్రే చేయాల్సిందిగా సూచించారు. చికిపోయిన, కుళ్లిన మగ ఆడ గెలలను తీసివేసి గర్భాండాజీమ్ మందును ఒక లీటర్ నీటిలో 1బి2 గ్రాములు కలిపి మొక్క ఖాండం, మొవ్వ భాగంలో పిచికారి చేయాల్సిందిగా రైతులకు అవగాహన కల్పించారు. రైతులు సూచనలు తప్పకుండా పాటించాలని ఎలాంటి సమస్యలు ఉన్నా ఫోన్ ద్వారా అయినా సంప్రదించి నివృత్తి చేసుకోవాల్సిందిగా ఆమె ఈ సందర్భంగా రైతులకు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన
### బిజెపి యువ నాయకులు



**నెరడిగొండ ఆగస్టు20(జనంసాక్షి):** మండల బీజేపీ. కార్యకర్తలకు పట్టించుకొనే నాయకుడే లేరని ఆడే గజేందర్ పేర్కొన్నారు.బుధవారం రోజున మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో తేజాపూర్ గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకులు శ్రీనివాస్ చేరారు.వారికి ఆడే గజేందర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల బీజేపీ కార్యకర్తలకు పట్టించుకొనే నాయకుడే లేడని, ఎన్నికల్లో తప్పవారు ఎప్పుడూ కనిపించరని ఆయన పేర్కొన్నారు. బీజేపీతో ఓరుగేదేమి లేదని, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు.ఈ సందర్భంగా చేరిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఆడే గజేందర్ కార్యకర్తలకు అండ గా ఉంటూ ప్రతి కార్యకర్తల కంటికి రెప్పల కాపాడు కుం టూ ముందుకు వెళ్తున్న తీరు,వారు యువకులకు ప్రోత్సహిస్తున్న తీరు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డియండి సద్దాం ఆత్మ డైరెక్టర్ సింగారపు స్వామి రాజేశ్వర్ మౌలానా అజీమ్ రాంరెడ్డి బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి పాల్గొన్నారు.

# సామాన్యుల స్వరం స్వతంత్ర జర్నలిస్టు

- డిజిటల్ మీడియా కు చట్టబద్దత చేయాలి
- ఇండిపెండెంట్ జర్నలిస్టుకు అక్రిడిటేషన్, సబ్సిడీ లోన్ ఇవ్వాలి
- హక్కుల సాధన కోసం త్వరలో భవిష్యత్ కార్యాచరణ
- జిల్లా అధ్యక్షులుగా ఎడమ శంకర్, ప్రధాన కార్యదర్శిగా బత్తిని అశోక్ ఎన్నిక, కె రాజేంద్ర ప్రసాద్,డిఎంజెయు రాష్ట్ర అధ్యక్షులు.

**జనగామ ప్రతినిధి, ఆగస్టు 20(జనంసాక్షి):** డిజిటల్ మీడియా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు నడవాలని డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. జనగామలో నిర్వహించిన డిజిటల్ మీడియా జర్నలిస్టుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒకప్పుడు ప్రధాన మీడియాలో పనిచేసిన జర్నలిస్టులు నేడు డిజిటల్ మీడియాలో ఉంటూ ఇండిపెండెంట్ జర్నలిస్టుగా పని చేస్తున్నారని తెలిపారు. స్వతంత్ర జర్నలిస్టు సామాన్యుల స్వరంగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ నిరంతరం జనహితం కోసం పనిచేస్తున్నారు. అలాంటి డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిజిటల్ మీడియాకు చట్టబద్ధ చేయాలని, ప్రతి ఇండిపెండెంట్ జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డుతో పాటు, సబ్సిడీ రుణం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలోనే ప్రజాభవన్ లో కలిసి డిజిటల్ మీడియా సమస్యలను పరిష్కరించాలంటూ ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ ఇస్తామని, ఆకుల సాధనలో భాగంగా త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. సోషల్ మీడియాను రాజకీయ పార్టీల నాయకులు తమ స్వార్థం కోసం వాడుకుంటూ నిజాయితీగా ప్రజల కోసం పనిచేస్తున్న జర్నలిస్టులను అనవసరంగా టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని



డిమాండ్ చేశారు. అనంతరం రాజేంద్రప్రసాద్ సమక్షంలో బైరబోయిన వెంకన్నను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, డి ఏం జేయు జనగామ జిల్లా అధ్యక్షులుగా ఎడమ శంకర్, ఉపాధ్యక్షులుగా మొగిలిపాక రవి, ప్రధాన కార్యదర్శిగా బత్తిని అశోక్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యుగంధర్ తలసిలా, సీనియర్ జర్నలిస్టు సాధం రాజయ్య, షాన్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగుంటచెరువుకు గండి కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

- ఎంసీపీఐయూ డిమాండ్

**బెల్లంపల్లి, ఆగస్టు 20, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలం ఎర్రగుంట చెరువుకు గండి కొట్టిన తిరుమల వెంచర్ (తిరుమల హిల్స్) రియల్ ఎస్టేట్ యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐయూ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఎంసిపిఐయు పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి, పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు 6 దశాబ్దాలకు పూర్వం నుండి 50, 60 ఎకరాలకు పైగా పొలాలు ఉండేవన్నారు. మత్స్యకారులు చేపలు పెంచుకొని ఉపాధి పొందేవారని, మేతకు వెళ్లిన పశువులు, మేకలకు నీరు, పచ్చిక గడ్డి ఉండేదన్నారు. ఈ చెరువు కట్ట వెంట 20, 30 సంవత్సరాల తాటి చెట్లు ఉంటే కళ్ళు తీసి అమ్ముకునే గీత కార్మికులకు ఉపాధిని చ్చేవన్నారు. అలాంటి చెట్లను కూకటి వేళ్ళతో పీకేశారని, ఎర్రగుంట చెరువును తిరుమల హిల్స్ రియల్ ఎస్టేట్ యజమాన్యం 2020, 2021 కరోనా కాలాన్ని ఆసరా



చేసుకుని మత్తడిని జేసీబీ పెట్టి కూల్చి గండి కొట్టడమే కాకుండా, చెరువు కట్టను పూర్తిగా ధ్వంసం చేసి భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. మత్స్యకారులు, గీత కార్మికులు, గ్రామ రైతులు, రెవెన్యూ, ఇరిగేషన్, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు స్పందించలేదన్నారు. ధ్వంసమైన చెరువును పరిశీలించిన దాఖలాలు లేవన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి ఈ చెరువు విషయంలో మాట్లాడిన అందరిని డబ్బులతో ప్రలోభపెట్టి కొనేశారని ఆరోపణలు చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా సంబంధిత అధికారులకు కూడా ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు లొంగిపోయారనే అనుమానాలు వస్తున్నాయాన్నారు. ఎర్ర గుంట చెరువు మత్తడి ధ్వంసం, కట్ట ద్వంసం, భూమి కబ్జా విషయాలపై సమగ్ర విచారణ జరిపి చెరువు ధ్వంసానికి, చెరువు భూమి కబ్జాకు పాల్పడుతున్న వారిపై, వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయూ పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**బెల్లంపల్లి, ఆగస్టు 20, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్ట ణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి



ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహి స్తున్నామని అన్నారు. నేడు 354వసారి దాత శ్రీకృష్ణాష్టమి సందర్భంగా మంచిర్యాలకు చెందిన రావుల హరీష్ చారి, ఆయన కుటుంబ సభ్యుల సహ కారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మందిదాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి ఉపాధ్యక్షు రాలు హనుమండ్ల రమాదేవి, కార్యవర్గ సభ్యులు బిమిని కనకయ్య, వాలంటీర్ ఎల్లల పోశం పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్స్ వర్కర్స్
## నూతన కార్యవర్గం ఎన్నిక



**బెల్లంపల్లి, ఆగస్టు 20, (జనంసాక్షి):** బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బెల్లంపల్లి నుంచి వివిధ ప్రాంతాలైన కన్నెపల్లి, బిమిని, వేమనపల్లి, దహెగాం, కొంచెల్లి వెళ్లే ఆటో డ్రైవర్ల సమక్షంలో అధ్యక్షునిగా కట్ట రామ్ కుమార్ ను, ఉపాధ్యక్షునిగా కేశబోయిన శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆటో యూనియన్ కాలపరిమితి మూడు సంవత్సరాలు ఉంటుందని వివరించారు. ఈసందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నా రు. ఈకార్యక్రమంలో మూడు మండలాల ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఏపీఎం విజయలక్ష్మి సేవలు శ్లాఘనీయం



**బెల్లంపల్లి, ఆగష్టు 20, (జనంసాక్షి):** ఏపీఎం విజయలక్ష్మి సేవలు శ్లాఘనీయమని వక్తలు అన్నారు. బుధవారం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రం లోని రైతు వేదికలో ఏపీఎం విజయలక్ష్మి వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లా డుతూ ఏపీఎం విజయలక్ష్మి స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేశారని అన్నారు. స్త్రీ నిధి రుణాలు మంజూరు చేసి ఉత్తమ ఏపీఎంగా అవార్డు పొందారని ఉద్యోగులకు బదిలీలు సహజం అని, బదిలీపై వెళ్లిన చోట కూడా ఇక్కడిలాగే మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలని కోరారు. నెన్నెల మండలంలో సుదీర్ఘ కాలం పని అందరితో కలివిడిగా ఉండి విధులు నిర్వహించడం ఆమెకే సాధ్యం అన్నారు. ఈకార్యక్ర మంలో ఏపీవో నరేష్, నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్, మాజీ ఎంపీపీ సంతోషం రమా దేవి ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సింగతి శ్యామల రాంచందర్, కాంగ్రెస్ సీనియ ర్ నాయకుడు తోట శ్రీనివాస్ పటేల్, సీసీలో బొమ్మెన సత్యనారాయణ గౌడ్, పంజాల ప్రకాష్ గౌడ్, ఐకేపీ సిబ్బంది, గ్రామైఖ్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల లైసెన్సులు రద్దు

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల




**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 20(జనంసాక్షి):** జిల్లాలో యూరియా కొరతను అధిగమించేందుకు వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖల సంయుక్త తనిఖీలలో భాగంగా అన్ని మండలాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీల పంపిణీ అవుతున్న యూరియా నిల్వలను పకడ్బందీగా రైతులకు పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుందనీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల అన్నారు.జిల్లాలోని ప్రైవేటు డీలర్ల యొక్క ఎరువుల నిలువలు యూరియా అమ్మకాలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రైవేటు డీలర్ల ద్వారా వీరి నుండి వచ్చిన యూరియా నిలువలను కూడా వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ, సంబంధిత టాస్క్ ఫోర్స్, సిబ్బంది ద్వారా నిత్యం పర్యవేక్షిస్తూ రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎరువుల దుకాణాలను టాస్క్ ఫోర్స్ టీములు ముమ్మురంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ ఎరువుల నియంత్రణ చట్టం 1985ను అతిక్రమించి ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్న జిల్లాలోని దోర్నకల్ 3, కురవి 2, మరిపెడ 1, చిన్న గూడూరు 1, నెల్లికుదురు 1, మహబూబాబాద్ 1 మొత్తం (9) ఎరువుల దుకాణదారుల లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వ్యాపారం నిర్వహిస్తున్న సలార్ తండా లోని ఒక షాప్ ఈశ్వరి ట్రేడర్స్ యజమానులకు షోకాజ్ మెమోలు ఇవ్వడం అయిందని వ్యవసాయ శాఖ అధికారిని ఒక ప్రకటన లో తెలిపారు.ముఖ్యంగా ప్రైవేటు ఎరువుల డీలర్స్ వారికి వచ్చే యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పకడ్బందీగా స్టాక్ రిజిస్టర్లలో ఈపాస్ మిషన్లలో, పొందుపరిచి బిల్లుల రూపంలో రైతులకు ప్రతి భస్త అందించాలని, ఆదేశిస్తూ నిబంధనలు పాటించని ప్రైవేటు డీలర్లను వారి లైసెన్సులను రద్దు చేస్తామని అలాగే వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు.

## పత్తి దిగుమతులపై సుంకాల ఎత్తివేత నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

- తెలంగాణ పత్తి రైతుల సంఘం డిమాండ్

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 20 (జనంసాక్షి) :** కేంద్ర బీజేపీ ప్రభుత్వం పత్తి దిగుమతులపై సుంకం ఎత్తివేత నిర్ణయంతో దేశ రైతాంగ ఆత్మహత్యలు మరింత పెరుగుతాయని ఎత్తివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ పుచ్చకాయల కృష్ణారెడ్డి, కో కన్వీనర్ మూడ్ శోభన్ అభిప్రాయపడ్డారు. బుధవారం విలేకరులతో మాట్లాడు తూభారతదేశంలో పత్తి సాగు విస్తీర్ణం సుమారు 120.55 లక్షల హెక్టార్లు. మన రాష్ట్రంలో దాదాపు 40 లక్షల ఎకరాలపైనే పత్తి పండిస్తారు. 2014లో అధికారంలోకి వస్తే డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తామని మోదీ ప్రకటించారు. రైతులకు ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పి ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 30 వరకూ పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాలను రద్దు చేయడం పత్తి ధరలపై నేరుగా ప్రభావం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలోని పత్తి వ్యాపారస్తులు విదేశాల నుంచి తక్కువ ధరకు పత్తిని పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకోవడంతో పాటు, భారీగా నిల్వ చేసుకుంటారు. మన రాష్ట్రంలో అక్టోబర్ నెలలో పత్తి పంట మార్కెట్ కు వస్తుంది. ఈ సమయంలో వ్యాపారులు సిండికేట్ గా మారి పత్తి రైతుల కష్టాన్ని దోపిడీ చేసే అవకాశం ఉంద ని అన్నారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల దేశవ్యాప్తంగా, మన రాష్ట్రంలోని చిన్న, సన్నకారు పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారు. పత్తి రైతుల ఆత్మహత్యలు దేశవ్యాప్తంగా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో దిగుమతి సుంకాలు తగ్గించడం వల్ల రైతాంగం మరింత సంక్షోభంలో పడుతుంది. వ్యవసాయ ఖర్చులు, ధరల ప్రకారం ఈ సంవత్సరం పత్తికి క్వింటాలుకు రూ.10, వేల75 రూపాయలు ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాము. పత్తి దిగుమతి సుంకాలు ఎత్తేయడం వల్ల



జాతీయ, అంతర్జా తీయ కార్పొరేట్ సంస్థలకు మేలు జరుగు తుంది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల వ్యవసాయ రంగ సంక్షోభం మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ దిగుమతి సుంకాలు ఎత్తి వేయడం వల్ల మన రాష్ట్రంలో పత్తి రైతులపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇప్పటికే పత్తి కొనుగోలు ప్రైవేట్ కి అప్పగించే కుట్ర చేశారు. దేశ రైతాంగానికి కీడు జరిగేలా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకున్న సుంకాల ఎత్తివేత నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ పత్తి రైతుల సంఘం డిమాండ్ డిమాండ్ చేసింది మీ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతుల ఆవేదనను అర్థం చేసుకొని దిగుమతుల సుంకం ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.

# నిరుపేద విద్యార్థి చదువుకు వైద్యుల చేయూత



**పాలకుర్తి, ఆగస్టు 20(జనంసాక్షి):** మండలంలోని పెద్దతండా (కే) గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన భూక్యా వంశీ ఢిల్లీ యూనివర్సిటీలో చదువు కునేందుకు సీటు రాగా. అడ్మిషన్ ఫీజు చెల్లించలేని దయనీయ స్థితిలో ఉండడ ంతో, పాలకుర్తికి చెందిన వైద్యులు డాక్టర్ సంజయ్ అధ్వర్యంలో బుధ వారం విద్యార్థికి రూ. 22 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భ ంగా డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ ఢిల్లీ యూనివర్సిటీలో చదువుకోవ డానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో తమకు తోచినంత ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో డాక్టర్ కోటేష్, డాక్టర్ చిదురాల మహేందర్, బీఆర్ఎస్ నాయకుడు కమ్మగాని వెంకటేశ్వర్లు, రాపాక సంతోష్, ఉన్నారు.

## పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్



**బెల్లంపల్లి, ఆగష్టు 20, (జనంసాక్షి):** పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని బెల్లంపల్లి రూరల్ సీఐ హనూక్ సూచించారు. బుధవారం ఆయన బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పండుగలు వచ్చిన ప్రజలందరూ కులమత భేదం లేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభ నేపథ్యంలో ముందస్తుగా ముస్లిం సోదరు లు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఈ శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వినాయక చవితి ఉత్సవాలు ముగిసేంతవరకు ప్రతి ఒక్కరు పోలీసు వారి సూచనలు పాటిస్తూ ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా జరుపు కోవాలని సూచించారు. వినాయక చవితి విగ్రహాలు పెట్టేవారు దారికి అడ్డంగా పెట్టకూడదని, సౌండ్ సిస్టం పోలీసు వారి అనుమతి తీసుకొని నిర్దేశించిన సమయంలో భక్తి పాటలు పెట్టుకోవాలని సూచించారు. మసీదుల ప్రార్థన సమ యంలో ఒకరికొకరు పోటీ పడకుండా సహకరిం చుకుంటూ ఆ సమ యంలో చూసి సౌండ్ సిస్టం తగ్గించుకునే ప్రయత్నం చేయాలన్నారు. ప్రతి మండపం వద్ద సంబంధిత వాలంటీర్లు ఎప్పటికీ అందుబాటులో ఉండాలని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించ కుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని అన్నారు. ప్రతి రోజు మా సిబ్బంది ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కిరణ్ కుమార్ తో పాటు ముస్లిం మత పెద్దలు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, పాల్గొన్నారు.

## వినాయకచవితి ముగిసేవరకు డీజేలకు అనుమతి లేదు

- పట్టణ ఎస్ఐ రాజశేఖర్



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 20 (జనంసాక్షి):** పట్టణంలో వినాయక చవితి సందర్భంగా డిజిటల్ సౌండ్ సిస్టమ్ (డీ.జె) లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని పట్టణ ఎస్ఐ రాజశేఖర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎస్. ఐపట్ట ణంలోని డీ.జే. నిర్వాహకులతో పోలీస్ స్టేషన్ లో ప్రత్యేక అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. మండపాల వద్ద గానీ, నిమజ్జన ఊరేగింపుల్లో గానీ డీ.జే. వినియోగం నిషేధించబడిందని వారికి తెలిపారు.భక్తులు శాంతియుతంగా, ప్రశాంతమైన వాతావరణంలో పండగ జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఉత్తర్వులు ఉల్లంఘించి డీజేలు వినిపించినట్లయితే, సంబంధితులపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ రాజశేఖర్ హెచ్చరించారు.

## సింహగర్జన సదస్సును విజయవంతం చేయాలి



**ఖానాపూర్ ఆగస్టు 20 (జనంసాక్షి):** ఈనెల 22వ తేదీన నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి వికలాంగుల సింహగర్జన సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నిర్మల్ జిల్లా కో ఇన్చార్జి రేడిగుంట సాగర్ పిలుపునిచ్చారు. బుధవారం ఈ సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ దారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉన్న పింఛన్లను రెట్టింపు చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని ఆయన ఆరోపించారు. నిరుపేదల పక్షాన అనునిత్యం పోరాడేందుకు ఎమ్మార్పీ ఎస్ సిద్ధంగా ఉందని అన్నారు. వికలాంగుల సింహగర్జన సదస్సుకు ముఖ్యఅ తిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ కృష్ణ మాదిగ హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎం.ఎస్.పి మండల శాఖ అధ్యక్షుడు రహీం, ఎం ఎస్ పి జిల్లా కోఆర్డినేటర్ శనిగారపు రవి, ఎమ్మార్పీఎస్ నిర్మల్ మండల ఇన్చార్జి నామత్కార్ లక్ష్మణ్, పాల్గొన్నారు.

# రైతులకు యూరియాను అందుబాటులో ఉంచాలి

- బీఆర్ఎస్, సిపిఎం నాయకులు డిమాండ్

**పాలకుర్తి, ఆగస్టు 20 (జనంసాక్షి):** యూరియాను రైతులను అందుబాటులో ఉంచాలని బీఆర్ఎస్, నాయకులు బుధవారం అధికారులను నిలదీశారు. మండల కేంద్రంలోని రైతు సేవా సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేస్తున్న కేంద్రానికి చేరుకొన్న బీఆర్ఎస్ నాయకులు మండల వ్యవసాయాధికారి శరత్చంద్రను కలిసి యూరియా స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పిదానికి చేసేదానికి ఎలాంటి పొంతనలేదని విమర్శించారు. మండలంలో యూరియా కొరత ఉందని ఈ విషయం తెలిసినప్పటికి అధికారులు స్పందించడంలేదని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎకరానికి రెండు బస్తాల చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విదంగా సీపీఎం మండల కమిటీ నాయకులు సైతం యూరియా పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు. రైతులకు సరిపడా యూరియా అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సోమన్న, సోమ సత్యం, బీఆర్ఎస్ నాయకులు కడుదుల కర్ణాకర్రెడ్డి, మహేందర్ నాయక్. తదితరులు ఉన్నారు.



# ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మార్చుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 20 (జనంసాక్షి):** ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మార్చుకొని విద్యార్థులకు మెరుగైన విద్య బోధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ నగరంలోని సుందరయ్య నగర్ జెడ్ పి పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. సుందరయ్య నగర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల ఎఫ్ ఆర్ సి హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల తెలుగు ఇంగ్లీష్ హిందీ భాషల పఠన సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించి, విద్యార్థులు సక్రమంగా చదవకపోవడంపై సంబంధిత ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బోధన పద్ధతులను మార్చుకోవాలని, అందుకుగాను ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో వసతులు, విద్యార్థుల ఆహార మెను, వంటగదిని పరిశీలిం చారు. రోజువారి మెనూ పక్కగా అమలు చేయాలన్నారు. విద్యార్థుల నుండి భోజనం నాణ్యత పై ఫీడ్బ్యాక్ తీసుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కగా అమలు చేయాలన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని, అందరూ విద్యార్థులు యూనిఫామ్ ధరించి పాఠశాలకు వచ్చేలా చూడాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. అధికారులచే నిరంతరం ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఏదైనా లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న రెండు గదుల మరమ్మతులకు చర్యలు చేపట్టాలని డీఈఓను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎంహెచ్ఓడాక్టర్ సాంబశి వరా వు, డీఈఓ జ్ఞానేశ్వర్, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గోదావరి నది పరివాహక ముంపు ప్రాంతాలను సందర్శన

- వెంకట్రావుపల్లి గ్రామస్తులను పరామర్శ
- ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్



**ములుగు ప్రతినిధి,ఆగస్టు 20 (జనంసాక్షి):** గోదావరి నది పరివాహ ప్రాంతాలైన కన్నాయిగూడెం మండలంలోని సమ్మక్క సారలమ్మ బ్యారేజ్, ఏటూరు నాగారం మండలంలోని రామన్నగూడెం కరకట్ట ప్రాంతాలను ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సందర్శించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ ఒక ప్రకటన ద్వారా మాట్లాడు తూ, భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నదికి వరద పెరిగి ఉధృతంగా ప్రవహిస్తున్న తరుణంలో ముంపు ప్రాంతాల ప్రజలందరూ అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఎవరూ కూడా చేపల వేటకు వెళ్లడం కానీ, పడవల లో నదులు దాటడం కానీ చేయకూడదని హెచ్చరించారు. తదనంతరం ముంపుకు గురైన వెంకట్రావుపల్లి గ్రామస్తులను కలిసి పరామర్శించి వారి బాగోగులు అడిగి తెలుసుకొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వరద ఉధృతి తగ్గేవరకు బయటకు వెళ్లకూడదని సూచి ంచారు. విపత్కర పరిస్థితులు ఎదురైతే ప్రజలు పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని, డైల్ 100 ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎటువంటి విపత్కర పరిస్థితి లు ఎదు రైన వాటిని ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని, ముంపు ప్రాంతాల ప్రజలకు తక్షణ సహాయం కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు డిడిఆర్ ఎఫ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్శనలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, సీఐ ఏటూరునాగారం అనుముల శ్రీనివాస్, ఎస్సై ఏటూరునాగారం రాజ్ కుమార్, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం



**మల్హర్, ఆగస్టు 20 (జనంసాక్షి):** ప్రమాదవశాత్తు అర్ధరాత్రి మంటలు చెలరేగి ఇల్లు దగ్ధమైన సంఘటన మండల కేంద్రమైన తాడిచర్ల లో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన అయిత శ్రీనాథ్ కిరాణాదు కాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన కుటుంబ సభ్యులు మంటలు అదుపు చేసే ప్రయత్నం చేశారు. అప్పటికే మంటల్లో దుకాణా సరుకులు, నగదు, ఓ ద్విచక్ర వాహనం, టివి కాలిపోయి రూ.5లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు. తహసీల్దార్ రవికుమార్ ఆదేశాల మేరకు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ మహేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## అప్పుల బాధతో ఉరివేసుకొని మృతి



**నెరడిగొండ ఆగస్టు20(జనంసాక్షి):** అప్పుల ఊబిలో చిక్కుకొని ఓ కూలీ రైతు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసు కుంది.స్థానిక ఎస్ఐ ఇమ్రాన్ తెలిపిన వివరాల ప్రకారం బుధ వారం రోజున మండలంలోని కుమారి గ్రామానికి చెందిన పోత గంటి లస్మన్న అను అతను కుటుంబ పోషణకు చేసిన అప్పులు ఎలా తీర్చాలో మనస్థాపానికి గురై మంగళ వారం రాత్రి సుమారు 9 గంటల 30 నిమిషాలకు ఇంట్లో ఉన్న ఫ్యాన్కి చీరతో ఉరి వేసుకొని మృతి చెందారు. అప్పుల బాధతో మృతి చెందిన మృతుడి భార్య పోతగంటి సుమలత చేసిన పిర్యాదు మేరకు ఎస్సై నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## రాష్ట్ర మహాసభలకు తరలిన సిపిఐ నాయకులు



**బెల్లంపల్లి, ఆగస్టు 20, (జనంసాక్షి):** సిపిఐ 4వ రాష్ట్ర మహాసభలకు బుధవారం బెల్లంపల్లి నాయకులు తరలివెళ్లారు. మేడ్చల్ జిల్లా కుతుబుల్లాపూర్ మండలం గాజులరామారంలో జరుగుతున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలకు రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి, బొల్లం పూర్ణిమ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, దాగం మల్లేష్, బికెఎంయు జాతీయ సమితి సభ్యులు అక్కపెల్లి బాపు, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, బెల్లంపల్లి పట్టణం సహాయ కార్యదర్శి బొల్లం అంబేద్కర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేకల రాజేశం, కొండుబానేష్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల రాజేష్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# పలువురి బైండోవర్



**బెల్లంపల్లి, ఆగస్టు 20, (జనంసాక్షి) :** బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొంతమంది పాత నేరస్తులను బుధవారం స్థానిక తహసీల్దార్ కృష్ణ ముందు బైండోవర్ చేసినట్లు బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. గత సంవత్సరం వినాయక నిమజ్జనం సందర్భంగా గొడవలకు కారణమై కేసులు అయిన వారిని పోలీస్ స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి మరోసారి అలా చేయకుండా తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేశామన్నారు. ఈ నెలాఖరులో గణేష్ ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో వారికి ముందస్తు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, ఈ సంవత్సరం గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి గొడవలకు పాల్పడకుండా శాంతి యుతంగా పండుగ వేడుకలను నిర్వహించుకోవాలని వారికి తెలిపారు. పోలీసు శాఖ వారి సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలని నిబంధనలు ఉల్లంగించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. శాంతిభద్రతకు విఘాతం కలగాకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## మాయమాటలు చెప్పి మోసగించిన నిందితుని రిమాండ్



**నేరడిగొండ ఆగస్టు20(జనంసాక్షి):** మండల పోలీస్ స్టేషన్ యందు బుధవారం రోజున ఓ బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమెను నమ్మించి మాయమాటలు చెప్పి మోసం చేసిన నిందితుడు అనురత్నం అక్షయ్ పై మండల పోలీస్టేషన్లో కేసు సీఆర్ నెం.177/25 యూ/ఎస్ 69,318(4) బిఎన్ఎస్ కేసు నమోదు చేయగా ఇచ్చోడ సిఐ ఇట్టి కేసును దర్యాప్తు చేసి నిందితుని రిమాండ్ చేశారు.

# తప్పని తిప్పలు వంతెన నిర్మించిన తీరని కష్టం...

- సర్కారు మారిన పూర్తికాని బ్రిడ్జి పనులు





**ఏటూరునాగారం,ఆగస్టు 20(జనంసాక్షి):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం, రాంనగర్ మధ్యలో ఉన్న జంపన్న వాగు వంతెన నిర్మాణం చేసి మూడు సంవత్సరాలు కావస్తుంది. అయినా రెండు గ్రామాల ప్రజలకు వర్షాకాలం వచ్చిందంటే కనీసం ద్విచక్ర వాహనం నడిచే పరిస్థితి లేదు. చినుకు పడితే చిత్తడే,బాట చారులకు తప్పని తిప్పలు కాలు పెడితే జారిపోవడం,కింద పడడం వల్ల రెండు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పూర్తి చేయాల్సి ఉండగా సదరు కాంట్రాక్టు బిల్లులు రాలేదని సమాధానం చెబుతున్నాడు. అధికారులు ప్రజా ప్రతినిధులకు, పట్టింపు లేదా అని రెండు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి పెరగడంతో రోడ్ మీదకు నీరు రావడం వలన రెండు గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచాయి.గోదావరి పెరగడంతో రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు అధికారులు హడావుడి చేస్తున్నారే తప్ప, ఇన్ని రోజులుగా లోతట్టు ప్రాంత ప్రజలు కనపడలేదా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కరకట్ట తెగితే..భయం గుప్పిట్లో ప్రజలుఅధునాతన టెక్నాలజీతో జియో పైపు ద్వారా కోతకు గురైన ఒడ్డు పక్కన ఇసుక నింపుతున్నారు. దీనివల్ల ఉపయోగం ఏమీ లేదని ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు గోదావరిలో పోసినట్టే నని ప్రజలు అంటున్నారు. ఒకవేళ గోదావరి కరకట్ట తెగిపోవడం జరిగమూడు నాలుగు గ్రామాల ప్రజలు ఆస్తి నష్టం ప్రాణం నష్టం పశు పాడిల నష్టం అధికంగా జరుగుతాయని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు అయినా ప్రజా ప్రతినిధులు అయినా కాంక్రీట్ వాలు గోడ నిర్మించాలని గ్రామాల ప్రజల ను రక్షించాలని ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదావరి ఉధృతి.పుష్కర ఘాటు వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో బుధవారం సాయంత్రం 6 గంటల వరకు 16.150 మీటర్లకు చేరుకుంది దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు కు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఉండాలని అధికారులు సూచించారు.

# సాంకేతిక రంగాన్ని అభివృద్ధి చేసింది రాజీవ్ గాంధే

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి





**పాలకుర్తి, ఆగస్టు 20(జనంసాక్షి):** భారతదేశాన్ని సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని. స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రాజీవ్ జయంతి సందర్భంగా రాజీవ్ విగ్రహానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ దేశంలో సాంకేతిక రంగం అభివృద్ధి చెందిందంటే దానికి రాజీవ్ గాంధేనని అన్నారు. ఇప్పుడు డిజిటల్ రంగం ముందుకు దూసుకుపోతుందంటే రాజీవ్ గాంధీ వల్లనేనని అభిప్రాయ పడ్డారు. వాణిజ్య, వ్యాపార రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలందరికి అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, మార్కెట్ చైర్మన్ లావుడి యా మంజుల, బండి పెల్లి మనమ్మ, గడ్డం యాకసోమయ్య, కమ్మగాని నాగయ్య, పెనుగొండ రమేష్, కారుపోతుల శ్రీనివాస్, ఎర్రబెల్లి రాఘవరావు, వీరమనేని యా కాంతరావు, పులి గణేష్, జలగం కుమార్, మాదాసు హరీష్, మోలుగూరి యాకయ్య, గాదపాక భాస్కర్, సలేంద్ర సంపత్, మామిండ్ల యాకయ్య, ఆకుల నాగరాజు, సలేంద్ర శ్రీనివాస్ వీరమనేని నర్సింహరావు. కామారపు సునీల్, ఆకుల నాగరాజు, ఉన్నారు.

# రాష్ట్ర బహిరంగసభ విజయవంతం చేయాలి

- గూగులోత్ కిషన్ నాయక్ పిలుపు



**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 20(జనంసాక్షి):** ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కమిటీ సారధ్యంలో ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఆదివాసులపై దౌర్జన్య కాండను తక్షణమే ఆపాలని, మావోయిష్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతూ ఈ నెల 24 న హనుమకొండ లోని అంటేడ్కర్ భవన్ నందు జరిగే రాష్ట్ర సభ ను విజయవంతం చేయాలని కోరుతూ మహబూబాబాద్ పట్టణం లోని డా.బి.ఆర్. అంటేడ్కర్ విగ్రహం ముందు పోస్టర్ ఆవిష్కరణ (గిరిజన సామాజిక చైతన్య వేదిక) ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కో కన్వీనర్ గూగులోత్ కిషన్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్ మాట్లాడుతూ తరతరాలుగా దట్టమైన అడవుల్లో అడవి తల్లిని నమ్ముకొని జీవిస్తూ ప్రకృతి పర్యావరణం కాపాడుతూ ఈ సమాజానికి స్వేచ్ఛమైన గాలిని అందిస్తున్న ఆదివాసీ ములవాసులపై కేంద్ర ప్రభుత్వం మోడి, అమిత్ షాలు దండకారణ్యంలో ఉన్న 29 రకాల ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి రాజ్యాంగ పరమైన ఆదివాసి చట్టాలను, హక్కులను 1/70 పిసా అటవీ హక్కుల పరిరక్షణ చట్టం, 5వ, 6వ షెడ్యూల్ చట్టాలను కాలరాసి అమాయకమైన ఆదివాసీలపై కేంద్ర బలగాలను, డి ఆర్ జె ఎల్ లను 5వ పిడ్యూల్ కాలరాసి వేల మంది బలగాలను దింపి మూడు కిలోమీటర్లకు 5000 మంది సైన్యాన్ని దింపి మావోయిస్టుల అణిచివేత పేరు మీద వందలాది మంది ఆదివాసీలను వారి గ్రామాలపై దమన కాండ నిర్వహిస్తూ మహిళల పైన హత్యాచారాలు చేయడం విడ్డూరకరం అని అన్నారు. అలాగే మావోలతో శాంతి చర్చలు జరపాలని కాల్పుల విరమణ వెంటనే ఆపాలని కేంద్ర బలగాలను తక్షణమే వెనక్కి పంపించి ఆదివాసులను రక్షించలాని అని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కాలరాయవద్దని దేశ సంపదను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిన్న చంద్రన్న, హలవత్ లింగన్న, దుడ్డేల రామ్మూర్తి, కొత్తపల్లి రవి, మైస శ్రీనివాస్, గూగులోత్ హరి నాయక్, సామ పాపయ్య, అలకుంట్ల సాయిలు, బత్తుల పాపన్న, ఎనుగుతల ఉప్పలయ్య, చేపూరి గణేష్, వెంకుడోత్ ఉపేందర్, కేశ లింగన్న, మహమ్మద్ వాహిద్, మోష పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**నూగూర్ వెంకటాపురం ఆగస్టు 20(జనంసాక్షి):** వెంకటాపురం మండల కేంద్రంలో ని విశ్రాంతి భవన ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతావనికి చేసిన సేవలు మరవలేము అని కొనియాడారు. రాజీవ్ గాంధీ దేశానికి ఇచ్చిన శాస్త్ర సాంకేతిక విప్లవానికి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల అందించి,రాజీవ్ గాంధీ శాశ్వతంగా ప్రజల గుండెల్లో నిలిచారని అన్నారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, తాలూకా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శీడం సాంబశివరావు, సొసైటీ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిడం మోహన్ రావు, కార్యకర్తలు, మాజీ ఎంపీటీసీ సీతాదేవి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలి

- వినుకొల్లు చక్రవర్తి బిజెపి మండల అధ్యక్షులు



**ఏటూరునాగారం,ఆగష్టు 20(జనంసాక్షి):** మండల లోని గోగుపల్లి గ్రామంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఎలుకపెల్లి శ్రీను ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు జీడి వాగు పొంగి శివాపురం, గోగుపెల్లి పొలాల మీదుగా ప్రవహించడం వల్ల అక్కడ ఉన్నటువంటి 50 నుంచి 60 ఎకరాలు వరి పంట కొట్టుకపోయి ఇసుక మేటలు వేసి ఎడారి చందంగా పొలాలు మారడం జరిగినది. ఈ నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు 50000 వేల నష్ట పరిహారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలి. లేని పక్షాన భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులకు నష్టపరిహారం ఇచ్చేంతవరకు రైతుల పక్షాన పోరాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం, మండల ప్రధాన కార్యదర్శి కందడి ఎలేందర్, మండల ఉపాధ్యక్షులు యానాల చంద్రారెడ్డి, మండల కార్యదర్శులు నరాల రవి, ఎట్టి లక్ష్మయ్య, అకిరా నందన్, యాసం నాగయ్య, సుంకరి భూపాల్, కనుకుల వెంకన్న పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీలో స్వర్ణోత్సవాలు




**భీమదేవరపల్లి:ఆగష్టు20(జనంసాక్షి):** కాకతీయ విశ్వవిద్యాలయం సర్వోత్సవాల్లో భాగంగా తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్,కేయూ సంయుక్తంగా మంగళవారం ప్రారంభించిన మూడు రోజుల తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ ఉత్సాహ భరితంగా ప్రారంభమైంది. హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన రామారపు సంధ్యారాణి-రాజు దంపతుల కుమార్తె ధనుశ్రీ, ఈ కార్యక్రమంలో తన భరతనాట్య ప్రదర్శనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.ధనుశ్రీ, మయూరి నాట్య కళాక్షేత్రం గురువు కుండే అరుణ రాజ్ కుమార్ శిష్యురాలిగా నిత్యం కృషి చేస్తూ, పలు కార్యక్రమాల్లో తన నృత్యంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటోంది. ఈ కార్యక్రమంలో ఆమె ప్రతిభను గుర్తించిన కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా ధనుశ్రీకి ప్రత్యేక అవార్డు లభించింది.ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఈసం నారాయణ,ఆల్ ఇండియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ ధనుశ్రీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మండపాలకు అనుమతి తప్పనిసరి

• సిఐ సిహెచ్.అజయ్ కుమార్



**ఖానాపూర్ ఆగస్టు 20 (జనంసాక్షి):** గణేష్ మండపాలకు ఆన్లైన్‌లో దరఖాస్తు తప్పనిసరిగా చేసుకోవాలని సిఐ సిహెచ్.అజయ్ కుమార్, ఎస్సై రాహుల్ గైక్వాడ్‌లు బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు ఫారాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమర్పించాలని ఆన్లైన్ ద్వారా వచ్చే క్యూఆర్ కోడ్‌ను సెక్యూరిటీ సిబ్బందికి కనిపించే విధంగా ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. పోలీసు వారి సూచనలు తు.చతప్ప కుండా పాటించాలని వివరించారు.

## పోలీస్ వారిని సత్కరించిన స్వేరోస్



**పర్వతగిరి ఆగస్టు 20 (జనంసాక్షి):** పర్వతగిరి మండల పోలీస్ స్టేషన్లో ఉద్యోగ విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై ప్రవీణ్ కానిస్టేబుల్ అనన్య లు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు గాను ఎంపిక చేయబడి జిల్లా కలెక్టర్ చే ప్రశంసా పత్రాలు అందుకున్న సందర్భంగా వారిని అభినందిస్తూ స్వేరోస్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించడం జరిగింది. స్వేరోస్ పర్వతగిరి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎద్దు రాహుల్, దరావత్ జీవన్‌ల ఆధ్వర్యంలో ఈ అభినందన సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్వేరోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్ అధికార ప్రతినిధి గారి జయరాజ్ లు మాట్లాడుతూ అనతి కాలంలోనే తమ సేవల ద్వారా మంచి గుర్తింపును పొంది ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కాబడి ఉన్నతాధికారుల చేత ప్రశంసలు అందుకోవడం అభినందనీయమని అన్నారు. వారు తమ ఉద్యోగ భవిష్యత్తులో ఉన్నత స్థాయి పదవులను చేపట్టాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వేరో మండల కమిటీ నాయకులందరూ ప్రవీణ్, అనన్య లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ భద్రాద్రి జోనల్ నాయకులు జంగిలి యాకయ్య పర్వతగిరి మండల నాయకులు జైపాల్, గౌతమ్, నవీన్, వినోద్, గణేష్, సిద్దు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గూడూరులో కళాశాల వసతి

## గృహాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలి

• రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బానోత్ దేవేందర్




**గూడూరు,ఆగస్టు20(జనంసాక్షి):** గూడూరు మండల కేంద్రంలో కళాశాల వసతి గృహాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలనీ డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బానోత్ దేవేందర్ అన్నారు.బుధవారం గూడూరు మండల కేంద్రంలో డిఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ వీరేష్ ఆధ్వర్యంలో తహసీల్దార్ నాగ భవానికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈసందర్బంగా దేవేందర్ మాట్లాడుతూ గూడూరు మండల కేంద్రంలో కళాశాల వసతి గృహాన్ని తక్షణమే,సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ ను ఏర్పాటు చేయకపోతే విద్యార్థులతో కలసి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని అయన అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాదాపు 100కు పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని,వివిధ గ్రామాల నుండి దూర ప్రాంతాల నుండి విద్యార్థులు అనేక అవస్థలు పడుతూ కళాశాలకు వస్తున్నారని, మధ్యాహ్న సమయంలో భోజనం కూడా తీసుకురావడం లేదని,దీని ద్వారా విద్యార్థులు మధ్యాహ్నం పస్తులతో ఉండాల్సిన అవసరం ఏర్పడిందని అయన ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాకాల సమయంలో విద్యార్థులు కాలేజీకి వెళ్లడం మానేస్తున్నారని,అందువలన విద్యార్థులు సిలబస్ కు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని,తక్షణమే కళాశాల వసతి గృహాన్ని ఏర్పాటు చేసి, సమస్యను పరిష్కరించాలని అన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**బెల్లంపల్లి, ఆగష్టు 20, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య సూచనల మేరకు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి రాజీవ్ గాంధీ చేసిన స్మరించుకున్నారు. రాజీవ్ గాంధీ హయాంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, దేశానికి సాంకేతికను పరిచయం చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు చిలుముల శంకర్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ మల్లారపు చిన్నరాజం, నాయకులు ఎంఏ నయీమ్, బండి ప్రభాకర్, కంకటి శ్రీనివాస్, బండి రాము, మేకల శ్రీనివాస్, లెంకల శ్రీనివాస్, తాళ్ల కృష్ణ మోహన్, రామగిరి శ్రీనివాస్, దేవసాని ఆనంద్, గంప లక్ష్మీనారాయణ, ఎండి ఖాజా పాషా, ఎండి ఆసిఫ్, చింతపండు శ్రీనివాస్, మతమరి శ్రీనివాస్, జాన్ సుందర్, దీకొండ రాయలింగు, అల్లం కిషన్, తాటిచెట్టు శ్రీనివాస్, ఎండి ఓజియార్, బాబురావు, ఎల్తూరి శంకర్, శేఖర్, టీఎల్ చారి, కల్వల కేశవులు,



వెంకటట్, శ్రీకాంత్, ఎలిగేటి శ్రీనివాస్, బండి శ్రీనివాస్, నెల్లి సమ్మన్న, నూనె ప్రభాకర్, గంధం రమేష్, కుడికాల శివశంకర్, గజ్జల కృష్ణమోహన్, పారుపల్లి పరమేష్, సబ్బాని రాజనర్సు, ఏక్ నాథ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రంజిత్, మీసా నారాయణ, గోవర్ధన్, ఎండీ సజ్జు, ఇజాజ్, ఇలియాస్, యునూస్, విష్ణు భక్తుల శ్రీనివాస్, సురేష్, ముత్యాల రవితేజ. యూత్ కాంగ్రెస్ నాయకులు జాగరీ వెంకట్ యాదవ్, దుబ్బాక రంజిత్ కుమార్, కాపురపు కిరణ్, కాంగ్రెస్ మహిళా నాయకురాల్లు ముల్కల మంగ, ముత్తమళ్ళ కావ్య జ్యోతి, యాట సుజాత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# కీర్తి నగర్ పిహెచ్సి ఆకస్మికంగా తనిఖీ

• కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ ప్రతినిధి, ఆగష్టు 20(జనంసాక్షి):** వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కీర్తి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం కీర్తి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతిరోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల స్టోర్ రూమ్ లో స్టాక్ వివరాలను తనిఖీ చేసి మందుల గడువు తేదీలను పరిశీలించారు. పారాసెటమాల్ మందు అధికంగా ఉండడం పై ఫార్మసీ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అవసరం మేరకే మందుల ఇండెంట్ తెప్పియాలన్నారు. ప్రతి మందు ఈ ఔషధం ప్రకారమే రోగులకు అందించాలన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి మరింతగా పరిశుభ్రంగా ఉంచాలని, స్క్రాప్ ను వెంటనే తొలగించుటకు చేయుటకు చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందించాలని తద్వారా ప్రజల్లో ప్రజా వైద్య సేవలపై నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు.



హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని సూచించారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డీఈఓ జ్ఞానేశ్వర్, మెడికల్ ఆఫీసర్ హుస్సేన్ పాల్గొన్నారు.

## వినాయక విగ్రహా నిర్వాహకులు ఆన్లైన్లో

### దరఖాస్తు చేసుకోవాలి

• స్టేషన్ ఘన్పూర్ సీఐ జి.వేణు



**స్టేషన్ ఘన్పూర్, ఆగష్టు 20 (జనంసాక్షి) :** స్టేషన్ఘన్పూర్ పట్టణ కేంద్రంతో పాటు, మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలు పెట్టే నిర్వాహకు లు తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని స్టేషన్ ఘన్పూర్ సీఐ జి వేణు తెలిపారు. తన కేంద్రం లోని పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ మీటింగ్ పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ వేణు మాట్లాడుతూ వినాయక చవితి లో భాగంగా వినాయక విగ్రహం పెట్టు వారు ఆన్లైన్‌లో అప్లికేషన్ చేసుకోవాలని, వినాయక మండపం లో కరెంట్ పర్మిషన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి రోజు రాత్రి ఒక్కరు పాడుకోవాలని, డీజే సౌండ్‌లు పెట్టకూడదని కొత్త ప్రదేశాలలో విగ్రహా లు పెట్టరాదని తెలిపారు, అన్ని మతాల వారు కలిసి కట్టుగా పండుగ జరుపుకోవాలని సందేశం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ లు వినయ్ కుమార్, రమేష్, రాజేష్, మనీషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### లక్ష్మారెడ్డిపల్లిలో

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో బుభవారం పోచమ్మతల్లి బోనాల ఉత్సవం గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. పవిత్ర శ్రావణమా సం పురస్కరించుకుని చివరి బుధవారం పోచమ్మ తల్లికి బోనాలతో మొక్కు లు సమర్పించుకున్నారు. ఎంతో భక్తి శ్రద్ధలతో మహిళలు ఉపవాస దీక్షలు చేపట్టి అమ్మవారిని పూజించారు. డప్పు వాయిద్యాల నడుమ, శివ సత్తుల పునకాలతో గ్రామ వీధులలో ఊరేగింపుగా బోనాలు నెత్తిన ఎత్తుకుని పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పోచమ్మ తల్లి దగ్గరికి చేరి వైభవంగా వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాల తోపాటు పాడిపంటలు సమృద్ధిగా పండాలని పోచమ్మ తల్లి ని కోరుతూ కోళ్లు, పొట్టేలను అమ్మవారికి బలి ఇచ్చి నైవేద్యంగా సమర్పించారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోకరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

- నది పరివాహక ప్రాంతం వైపు ప్రజలు వెళ్లకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 20 (జనంసాక్షి):** గత వారం రోజుల నుండి జిల్లాలో జరుగుతున్న వర్షాల కారణంగా జిల్లాలోని వాగులు, గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలోకి ఎవరు వెళ్లకుండా బందోబస్తు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, మండల తహసిల్దార్ రఫతుల్లా, సి. ఐ. ప్రమోద్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .... భారీ వర్షాల నేపథ్యంలో ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నది తీరాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. మండల తహసిల్దార్, సి.ఐ., ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్ లతో కలిసి మాత శిశు ఆసుపత్రి లో వార్డులు, మందుల నిల్వలు, ఐసియు, పిల్లల వార్డు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి లోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించి అశుభ్రంగా చేసే వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, పాత మంచిర్యాలలో నిర్మితమవుతున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసే విధంగా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ



**చెన్నారావుపేట, ఆగస్టు 20 (జనంసాక్షి):** విద్యార్థులకు శానిటరీ ప్యాడ్స్ ను మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నారీ మహిళ ఆరోగ్య సంకల్పం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు శానిటరీ ప్యాడ్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, మహిళ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని, మహిళ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పద్మ బాయి, కోతి మమత జ్యోతి, సునీత, శిరీష, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# టేకుమట్ల కుమ్మరి సంఘం

## మండల అధ్యక్షుడిగా సముద్రాల మొండయ్య

**టేకుమట్ల ఆగస్టు 20 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆదేశాల మేరకు టేకుమట్ల మండల ఇన్చార్జి ఆకారపు శంకరయ్య సమక్షంలో కుమ్మరి సంఘాన్ని కుల పెద్దలు అందరు కలిసి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కుమ్మర సంఘం టేకుమట్ల గౌరవ అధ్యక్షులు-నాంపెల్లి వీరేశం మండల అధ్యక్షుడి గా సముద్రాల మొండయ్యఉపాధ్యక్షులు - సముద్రాల రాజయ్య, పోతుగంటీ రమేశ్ప్రధాన కార్యదర్శి -ఇజ్జిగిరి సంపత్ కోశాధికారి-ఆరుట్ల రమేష్ కార్యదర్శి-ఆరుట్ల ఐలయ్య సహాయ కార్యదర్శి-ఆరుట్ల శ్రీనివాస్ ప్రచార కార్యదర్శి -కానుగుల రాజు సలహాదారులు-కాసూరి శ్రీనివాస్కార్యవర్గ సభ్యులు-ఆరుట్ల సంపత్, సిలువేరు రాజయ్య, ఆరుట్ల శ్రీనివాస్, సముద్రాల అనిల్ కుమార్, కాసూరి శంకర్, పోతుగంటి దేవేందర్, చెల్పురి ఐలయ్యతదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇటుకల రమేష్, కూనారం రఘు, పైడిపాల రాజు, ఇటకాల రాజేందర్ , సిలువేరు సుధీర్, ఆకారపు వేణు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సముద్రాల మొండయ్య అధ్యక్షులు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న మా కుల పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను కుమ్మరి కులవృత్తికి సంబంధించి ఏ సమస్య వచ్చినా ఆ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని , వారి హక్కుల కోసం పోరాడుతానని తెలియజేశారు.

# బాసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ రాజా రమేష్

- జ్వర ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి



**నిర్మల్ రూరల్,ఆగస్టు20(జనంసాక్షి):** నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని బాసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ రాజా రమేష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో ఆయన మాట్లాడుతూ వరద ముంపు ప్రాంతాలలో అలాగే జ్వరము ఎక్కువగా ఉన్నటువంటి ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రతి వారంలో డ్రై డే నిర్వహించాలని తెలిపారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధు లు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు వైద్య సేవలు అందిం చాలని ఆయన సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు ఔషధాలను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు .అనంతరం అక్కడ ఉన్నటువంటి రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అజర్,ఇంతియాజ్ అలీ,పాల్గొన్నారు.

# శిశువులకు తల్లిపాలు అత్యుత్తమ ఆహారం

- మంత్రి జూపల్లి కృష్ణారావు




**నిర్మల్ రూరల్,ఆగస్టు20(జనంసాక్షి):** శిశువులకు తల్లిపాలు అత్యుత్త ఆహారం అని ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన బేబీ ఫీడింగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వలన శిశువుల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా సమృద్ధిగా పోషకాహారం అందుతుందని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని,రక్తహీనత, రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందే అవకాశం ఉందని వైద్యులు సూచించారని మంత్రి తెలిపారు. ప్రతి శిశువుకూ తల్లిపాలు అందించాల్సిన అవసరాన్ని వైద్యశాఖ అధికారులు ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గర్భిణీలు,పాలిచ్చే తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్,ఆర్డీవో రత్న కళ్యాణి, జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్,అధికారులు, పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన

- గౌడ సంఘం నేతలు



**చిట్యాల ఆగస్టు 20 (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన బుర్ర రాజయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా బాధిత కుటుంబాన్ని బుధవారం తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుమారులు బుర్ర చక్రపాణి(ఆంధ్రప్రభ రిపోర్టర్), దేవేందర్ (హెూంగార్డ్ )లను పరామర్శించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలొ తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గౌడ్,బుర్ర రఘు గౌడ్, నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

# మొబైల్ దూరమైతే...మీ లక్ష్యం సాధ్యం

- విద్యార్థులకు అవగాహన కల్పించిన కొత్తగూడ ఎస్ఐ రాజుకుమార్



**కొత్తగూడ ఆగస్టు 20 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో మొబైల్ వాడకం తో వచ్చే అనర్థాలపై ఎస్ .ఐ రాజ్ కుమార్ అవగాహన కల్పించారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే మొబైల్ కు దూరంగా ఉండాలని కోరారు. పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ద్విచక్ర వాహనం నడిపే సమయం లో ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని తల్లిదండ్రులకు సూచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 20 (జనంసాక్షి) :** స్టేషన్ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని పల్లగుట్ట క్రాస్ రోడ్ వద్దగల సాంఘికసంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల లో ఒక విద్యార్థికి డెంగ్యూ పాజిటివ్ వచ్చినందున బుధవారం మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగినది అని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రుబీనా, డాక్టర్ అజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ జ్వర లక్షణాలు కలిగిన 91 మంది విద్యార్థులను పరీక్షించి 44 మంది విద్యార్థుల రక్త నమూనాలు సేక రించడం జరిగిందని అన్నారు. విద్యార్థుల నివాస గదులలో దోమల నివారణ కొరకు పైరెత్రం స్ప్రే చేయించ డం జరిగిందని, నీరు నిల్వ ప్రాంతాలలో ఏఎల్ఓ యాక్టివిటీస్ చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థుల కు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్య క్రమంలో ఘనపూర్ డివిజన్ సిహెచ్ఓ వెంకటస్వామి, ఎస్‌యుఓ శేషయ్య , కళాశాల ప్రిన్సిపల్ ,కళాశాల ఆస్థాన వైద్యుడు డాక్టర్ పవన్, ఆరోగ్య కార్యకర్త ప్రేమలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యతకు పాతర.. అవినీతి జాతర..

కాటారం, గొల్లపల్లి మధ్యలో జరుగుతున్న తారురోడ్డు నిర్మాణపనుల్లో నాణ్యత కొరవడింది. గుంతలమయంగా ఉన్న పాత తారు రోడ్డును తొలగించి, నూతనంగా నాణ్యతతో తారు రోడ్డును నిర్మించాల్సిన సబ్ కాంట్రాక్టర్, ఆవైపు చర్యలు చేపట్టకుండా, నాణ్యమైన గట్టి మొరం పోయకుండా తీసేసిన పాత తారు ముక్కలను వేసి రోడ్డు ఎత్తు పెంచి అడపాదడపా పనులను కొనసాగిస్తున్నాడు. పాత తారుముక్కలపై చూర, కంకర వేసి రోడ్డురోలర్ తో చదును చేయిస్తున్నాడు. దీంతో నిత్యం భారీ వాహనాలు నడిచే రోడ్డు వాహనాల తాకిడికి ఆదిలోనే గుంతలు ఏర్పడుతున్నాయి. కొత్త తారు రోడ్డుపై పడిన గుంతలను చూసి వాహనచోదకులు మండిపడుతున్నారు. ఆదిలోనే కొత్త తారురోడ్డుపై ఇన్ని గుంతలు పడడమేంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ రోడ్డు పనులు సక్రమంగా చేయకపోవడం,



నాణ్యత లేకుండా నిర్మించడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కోట్లాది రూపాయలతో నిర్మించే రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించడం వల్ల రోడ్లు త్వరగా పాడైపోతున్నాయి. దీనివల్ల ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఏర్పడుతుంది.

**నిద్రమత్తులో అధికారులు..**

కాటారం రోడ్డు పనుల్లో నాణ్యత లోపించింది. రోడ్డు పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు, సబ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యాన్ని పట్టించుకోకుండా నిద్రమత్తులోకి జారుకున్నారు. కాంట్రాక్టర్లు అందించే అమ్యమ్యాలకు ఆశపడి అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి నిర్లక్ష్యం వల్ల వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ప్రజాధనం కూడా వృధా అవుతుంది. కాంట్రాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టాలంటే రోడ్డు పనుల నాణ్యతను పర్యవేక్షించడానికి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, నాణ్యత లేని పనులు నిర్వహిస్తున్న సబ్ కాంట్రాక్టర్ పై కొరడా ఝుళిపించి తగు చర్యలు తీసుకోవాలని, పనులు నాణ్యతతో నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

# యూరియా కొరత లేదు

రైతులకు పంటల ఆరోగ్య దీపిక కార్డులలో పంపిణీ చేసిన యూరియా వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల వద్ద ఎక్కువమంది రైతులు వస్తున్న నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ద్వారా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. యూరియాకు బదులు నానో యూరియా యొక్క ప్రాముఖ్యతను వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అందుకుగాను వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, జిల్లాలోని 650 డీలర్ల వద్ద నానో యూరియా అందుబాటులో ఉంచుకుంటూ రైతులకు అవగాహన కల్పిస్తూ వినియోగించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రగతిశీల రైతులకు నానో యూరియా లాభాల గురించి వివరిస్తూ వారి ద్వారా సామాన్య రైతులలో నానో యూరియా వాడకం పై చైతన్యం కల్పించాలన్నారు. యూరియా సక్రమ సరఫరా లో భాగంగా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా యూరియా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి సి ఓ నీరజ, డిపిఓ కల్పన, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ టీవీ,ఇంటర్నెట్ కేబులుల తొలగింపు



**నస్పూర్ (జనం సాక్షి):** నస్పూర్ మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఏఇ రామచందర్ ఆధ్వ ర్యంలో సిబ్బంది కరెంటు స్తంభాలకు కట్టిన కేబుల్ టీవీ,ఇంటర్నెట్ కేబుల్ లను తొలగించడం జరిగింది.విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టినట్టు ఏఇ తెలిపారు. ఇంటర్నెట్, కేబుల్ నెట్వర్క్ మరే ఇతర నెట్వర్క్ సంబంధించిన వారు కేబులను కరెంట్ స్తంభాలకు ఇష్ట రీతిలో కట్టరాదని,విద్యుత్ సరఫరాకు ఇబ్బందికి లేకుండా తగిన పద్ధతిలో కట్టుకోవాలని ఏఈ సూచించారు.ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ పాపాలాల్ ,లైన్ ఇన్స్పెక్టర్ ధరణి రమేష్, లైన్మెన్ సతీష్,కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు వేయించాలని ఎమ్మెల్యేకు వినతి

**నిర్మల్ బ్యూరో, ఆగస్టు20,(జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని బోర్ర గణేష్ కాలనీ సీసీ రోడ్లను బురద రోడ్డుగా గ్రామపంచాయతీ అధికారులు మార్చి వేశారు. బాసర గ్రామంలోని రోడ్లు చినుకు పడితే చిత్తడిగా మారే విధంగా అధికారులు సీసీ రోడ్లపై మొరం వేసి రోడ్లను బురదమయం చేశారు. గతంలో 2022 వ సంవత్సరం అప్పటి తెలంగాణ ప్రభుత్వం బోర్ర గణేష్ కాలనీకి 9 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు కు అనుమతి ఇచ్చింది. గ్రామానికి చెందిన ఒక కాంట్రాక్టర్ ఈ రోడ్డు పనులను చేయడానికి అగ్రిమెంట్ తీసుకున్నాడు. బోర్ర గణేష్ కాలనీకి చెందిన వార్డు సభ్యుడు ఈ రోడ్డును వేయొద్దు అంటూ కాంట్రాక్టర్ కు అడ్డుపడ్డాడు. దీంతో రోడ్డు పనులు ఆగిపోయాయి. రోడ్డు పూర్తిగా గుంతల మయం అవ్వడంతో స్థానిక గ్రామపంచాయతీ అధికారులు ఈ సీసీ రోడ్డుపై మొరం వేసి చేతులు దులుపుకున్నారు. ప్రస్తుతం ఈ రోడ్డు వర్షాల కారణంగా బురదమయంగా మారింది. బాసర గ్రామపంచాయతీ కి చెందిన అధికారులు ఈ రోడ్డుకు మల్లి తొమ్మిది లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు అనుమతిని ఇచ్చారు.



గ్రామానికి చెందిన సదరు కాంట్రాక్టర్లు ఈ కాలనీకి చెందిన సిసి రోడ్డు పనులను చేయడానికి నిరాకరి స్తున్నారు. గతంలో కాలనీకి చెందిన వార్డు సభ్యుడు వచ్చి తన అపరాధాన్ని ఒప్పుకుంటే తప్ప ఈ రోడ్డు పనులు మొదలు పెట్టమని సదరు కాంట్రాక్టర్ అంటున్నారు.

ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రామారావు పటేల్ కు బాసర గ్రామానికి చెందిన బోర్ర గణేష్ కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంపై స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే బాసర మండల కేంద్రంలోని బోర్ర గణేష్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.

# కార్మికుల సంక్షేమం కోసం బిఎంఎస్ కృషి

- బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య



**జైపూర్, ఆగస్టు 20 (జనంసాక్షి) :** సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం బిఎంఎస్ ముందుండి కృషి చేస్తోందని, దీర్ఘకాలిక పోరాటం ఫలితంగా జైపూర్ పవర్ ప్లాంట్ వద్ద ఈఎస్ఐ డిస్పెన్సరీ/హాస్పిటల్ కు ఆమోదం లభించిందని బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ, ప్రధాన కార్యదర్శి దుస్స భాస్కర్ లు తెలిపారు. బుధవారం నాడు మంచిర్యాల జిల్లా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెన్న కేశవుల చిరంజీవి కి ఆసుపత్రి నిర్మాణం కోసం భూమి కేటాయింపుపై వారు మెమోరాండం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ బిఎంఎస్ చేసిన విజ్ఞప్తిపై యాజమాన్యం సానుకూలంగా స్పందించి, త్వరితగతిన భూమి కేటాయింపు చర్యలు చేపడతామని హామీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. భవిష్యత్‌లో బిఎంఎస్ కార్మికుల ఆరోగ్యం, సంక్షేమం కోసం మరింత బలమైన పోరాటం సాగిస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్, నాయకులు వెంకటేశ్వర్లు, కిషన్ రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవం



**ఖానాపూర్ ఆగస్టు 20 (జనం సాక్షి) :** ఖానాపూర్ సీనియర్ ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత మంగళవారం పట్టణంలోని జెకె ఫంక్షన్ ప్లాజాలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా సీనియర్ జర్నలిస్టు కారింగుల వెంకటేశ్వర్లు వ్యవహరించగా సహాయ అధికారులుగా రాచమల్ల రాజశేఖర్, దాత్రిక లక్ష్మణ్ లు వ్యవహరించారు. కాగా అధ్యక్షుడుగా పడాల లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షుడుగా రాచమల్ల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా కోమటిపల్లి వేణుగోపాల్, కార్యనిర్వాహ అధ్యక్షునిగా సిరిపురపు నాగరాజు, కోశాధికారిగా మధిర శ్రీనివాస్, సమన్వయకర్తగా మంత్ర రాజ్యం దేవేందర్, ఉపాధ్యక్షులుగా పల్లెర్ల శ్రీనివాస్, బండపాటి సంతోష్, అల్వాల శ్రీనివాస్, అలీం, తిరుక్కోవేల ప్రవీణ్, ఊరె రాజేశ్వర్ లతో పాటు సంయుక్త కార్యదర్శులు, ముఖ్య సలహాదారులు, ప్రచార కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

# ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**మరిపెడ ఆగస్టు 19, (జనంసాక్షి) :** డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరాగాంధీ సెంటర్ వెంకటేశ్వరఎరువులు దుకాణం, సాలార్ తండ ప్రాంతాలలోని ఫర్టిలైజర్ షాపులను, మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజి, కురవి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను, గోడౌన్ ల లోని ఎరువుల నిల్వలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాకు నమోదును అధికారులతో కలిసి పరిశీలించారు. ఎరువుల రైతులతో మాట్లాడారు. ఎరువుల గురించి ఆందోళన చెందరాదని సమృద్ధిగా నిలువలు ఉన్నట్లు తెలియజేశారు. యూరియాను కొనుగోలు చేసేటప్పుడు రైతులు భూమి వివరాలు ఆధార్ కార్డును పరిశీలించి ఇవ్వవలసిందిగా వ్యాపారస్తులకు సూచించారు. ఆన్లైన్ విధానం ఓపి ఎంఎస్ ద్వారా మాత్రమే యూరియాను పంపిణీ చేయాలన్నారు. అనవసరంగా కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే, అధిక ధరలకు విక్రయించిన, అక్రమ నిలువలు చేసిన, శాఖపరమైన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని, వారు హెచ్చరించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నుండి జిల్లాకు కావలసిన డిమాండ్ మేరకు యూరియాను తెప్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేశారు. మరిపెడ మండలం తానంచర్ల, దంతాలపల్లి మండల కేంద్రంలోని అయ్యప్ప టెండరస్ ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన (రెవెన్యు) అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ షాపులోని స్టాక్ నిల్వలను, తీసుకున్న వారి రశీదు లను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో వ్యవసాయ శాఖ అధికారులు, విజయనిర్మల, శ్రీనివాస్, సంబందిత మండలాల తహసిల్దార్ లు, రాజేశ్వరరావు, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# 108 సిబ్బంది అత్యవసర ఫోన్ కాల్స్‌కు స్పందించాలి

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు**



**ములుగు ప్రతినిధి, ఆగష్టు 20(జనంసాక్షి) :** కమీషనర్ ఆరోగ్యము మరియు కుటుంబ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఆదేశానుసారము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు 108 వాహనాన్ని తనిఖీ చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమన్వయ పరచుకొని కాన్పుకు దగ్గరగా ఉన్న గర్భిణీ స్త్రీలను సురక్షిత ప్రదేశాలకు గాని దగ్గరలో ఉన్న ఆసుపత్రులకు తరలించాలని, సమయపాలన పాటిస్తూ, అత్యవసర ఫోన్ కాల్స్ కు వెంటనే స్పందించి క్షతగాత్రులను నిర్ధేశిత ఆసుపత్రులకు తీసుకపోవాలని ఆదేశించారు. అటు తరువాత రిజిస్టర్ లను, రికార్డులను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో 108 వాహన జిల్లా మేనేజర్ రాజ్ కుమార్, డిఈఓ కిరణ్ మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూపాలపల్లి ప్రభుత్వ ఐటీఐలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్..

- అందుబాటులో ఆరు కోర్సులు, 172 సీట్లు..
- 28తో ముగియనున్న దరఖాస్తు గడువు..
- టెన్త్ పాసైన స్టూడెంట్స్ సద్వినియోగం చేసుకోవాలి..
- క్యాంప్ కార్యాలయంలో ఏటీసీ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ ప్రాంత నియోజకవర్గ కేంద్రాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను(ఏటీసీ) ఏర్పాటు చేసిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ జుమ్లా నాయక్,



కళాశాల సిబ్బంది, కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఏటీసీ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం భూపాలపల్లిలో సుమారు రూ.42.64 కోట్లతో కొత్తగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏటీసీలో రెండేళ్ల కాల పరిమితి కలిగిన ఆరు అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు ఉన్నట్లు తెలిపారు. పదో తరగతి పాస్ అయిన భూపాలపల్లి నియోజకవర్గ స్టూడెంట్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏడాది కోర్సుల్లో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, పార్టిషన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్ ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా, రెండేళ్ల కాలపరిమితితో ఉన్న కోర్సులు బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్, అడ్వాన్స్డ్ సిఎంసి మిషన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ పురుషులకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మొత్తం 172 సీట్లు ఉన్నాయని, నియోజకవర్గం విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 28వ తేదీ వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకునేవారు వెబ్ సైట్ చిరునామా **https://iti.telangana.gov.in** ను సందర్శించి రూ.100 రుసుము చెల్లించాలని ఎమ్మెల్యే తెలిపారు.

## రెండవ ప్రమాదక హెచ్చరిక జారీ చేశాం

- అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
- జిల్లా కలెక్టర దివాకర టి ఎస్.



**ములుగు ప్రతినిధి, ఆగష్టు 20(జనంసాక్షి) :** ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తూ ఉండడంతో జిల్లాలోని రామన్నగూడెం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగిందని, గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న సందర్భంగా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు గోదావరి వరద ఏటూరు నాగారం మండలం రామన్నగూడెం లో 15.83 మీటర్స్ చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేయడం జరిగిందని, ఏలాంటి ముప్పు ఏర్పడిన తక్షణమే అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. జిల్లాలోని వెంకటాపురం మండలంలో ఐదు కుటుంబాల వారిని, వాజేడు మండలంలో 15 కుటుంబాల వారిని, కన్నాయి గూడెం మండలంలో 33 కుటుంబాల వారిని, గోవిందరావుపేట మండలం లోని రెండు కుటుంబాల వారిని, ఏటూరునాగారం మండలంలో 50 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. జిల్లాలో 8 పునరావాస కేంద్రాలలో 75 కుటుంబాలకు చెందిన 216 మందిని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## ముచ్చటగా మూడోసారి ఆలయ పాలకమండలి నోటిఫికేషన్

**కాళేశ్వరం, ఆగస్టు 21 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ ఆలయం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ పాలకమండలి నోటిఫికేషన్ దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం విడుదల చేసింది. ఇప్పటికే రెండుసార్లు నోటిఫికేషన్ ప్రకటించగా ఆశావహులు దరఖాస్తు చేసుకొని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబు చుట్టూ చక్కర్లు కొట్టారు. అయితే తాజాగా బుధవారం మరల నోటిఫికేషన్ జారీ చేయడం గమనార్హం. ఈ నోటిఫికేషన్ ప్రకారం అయినా పాలకమండలి నియామకం జరుపుతారా ? అని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మహదేవపూర్ ఆగస్టు 20 (జనం సాక్షి) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల షాపును బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో పాటు ఎస్పీ కిరణ్ కారే, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. పిఎసిఎస్ షాపులో ఉన్న ఎరువుల నిల్వలతో పాటు రికార్డులను పరిశీలించారు. రైతులకు సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎరువుల పంపిణీలు ఎటువంటి లోపాలు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని రైతుల పంట సాగుకు సరిపడే ఎరువులను సరఫరా చేయాలని రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారుల అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే నానో యూరియా వినియోగం పై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంత రైతులకే ఎరువులు ఇవ్వాలని బయట రైతులకు ఇవ్వద్దని ప్రైవేట్ డీలర్లు యూరియాకు ఇతర ఎరువులు లింకు పెట్టి ఇవ్వద్దని అలా చేస్తే పోలీస్ కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్స్ రద్దు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ కారే, కాటారం సబ్ కలెక్టర్ మాయాక్సింగ్, పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి వ్యవసాయ శాఖ అధికారి జ్యోతి ఉన్నారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 20 ( జనం సాక్షి ) :** మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ మహ నీయుడు స్వర్గీయ రాజీవ్ గాంధీకి స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీకార్యాలయం లో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగినది. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి, బూర్ల శంకర్, సింగాపురం వెంకటయ్య,చింత ఎల్లయ్య, గట్టు రమేష్,కిషన్ రాజు, గట్టు చేరాలు,గట్టు రమేష్,మారపాక వసంత్, యాకు బ్ పాషా,సంపత్ రావు, గుర్రం సతీష్, బూర్ల రాజు నక్క పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

**గూడూరు,ఆగస్టు20(జనంసాక్షి):** మండల కేంద్రంలో మండల అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించి,జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వాంకుడోత్ కొమ్మాలు నాయక్,బీరం శ్రీపాల్ రెడ్డి,ఎల్ల నరేష్ రెడ్డి,బొల్లికొండ మధు,చంటి స్వామి,రాసమల్ల యాకయ్య. అర్రెమ్ వీరస్వామి,శ్రీనివాస్. తంగళ్ళపల్లి సునీల్,వల్లెపు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

గూడూరు మండలంలోని గుండెంగా గ్రామంలో చిత్ర పటానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించిన గుండెంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కందిక సుమలత,సొసైటీ డైరెక్టర్ తేజావత్ గొర్యా,సీనియర్ నాయకులు కందిక కృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కందిక శంకర్,దామోదర్,ఎండీ రబ్బానీ,మంజు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

**రామకృష్ణాపూర్ ఆగస్ట్ 20 (జనంసాక్షి):** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలు రామకృష్ణాపూర్ పట్టణంలోని రాజీవ్ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టీపీసీసీ సభ్యులు రఘునాథ్ రెడ్డి, మాజీ చైర్మెన్ జంగం కళ, నాయకులు గాండ్ల సమ్మయ్య, శ్యామ్ గౌడ్, కళ్యాణ్, రాజం, వేణు, శ్రీను, ప్రేమ్ సాగర్, రమేష్, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, రవీందర్, భాస్కర్, శ్రీనివాస్, మహిళా నాయకురాలు శారద, కమల, లత పాల్గొన్నారు.

**జైపూర్, ఆగస్టు 20 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.డి ఫయాజ్ ఆధ్వర్యంలో రాజీవ్









గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శీలం వెంకటేశం, ఆసంపల్లి శ్రీకాంత్, గద్దల అనిల్ కుమార్, సుమన్, షారుక్, మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**భీమదేవరపల్లి, ఆగస్టు 20(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలం ములుకనూరు అంబేద్కర్ కూడాలి వద్ద బుధవారం రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పరస్పరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ వేడుకలో మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య,ఎదుల పురం తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి,కేతిరి లక్ష్మారెడ్డి,గజ్జల రమేష్,ఆదరి రవీందర్,దబ్బా శంకర్, సతీష్,శంకర్,మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ నూతన ఎస్సైగా రాజు



**భీమదేవరపల్లి:ఆగస్టు 20(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ నూతన ఎస్సైగా గీసుకొండ పోలీస్ సష్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ రాజు రానున్నారు.భీమదేవరపల్లి మండలంలో గత రెండున్నర సంవత్సరాలుగా సబ్ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న సంద్రు సాయిబాబును వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ కు సాధారణ బదిలీలలో భాగంగా బదిలీ అయ్యారు. బుధవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న 13 మంది సబ్ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలు జారీ చేశారు. కాగా గీసుకొండ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రాజును ముల్కనూర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు.

## యూరియా సరఫరా పై ఇబ్బందులు రావొద్దు..



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** యూరియా సరఫరాపై రైతు లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం యూరియా సరఫరాపై క్యాంపు కార్యాలయం నుండి వ్యవసాయ, సహకార, సహకార సంఘాల సీఈఓలు, మార్క్ ఫెడ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటలకు అవసరమైన యూరియా రైతులకు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసుల పంటలు ఒకేసారి సాగు చేయడం వల్ల యూరియా వినియోగం పెరిగినట్లు తెలిపారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించి రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రైవేటు డీలర్లు యూరియా కొనుగోలుకు ఇతర యూరియా తీసుకోవాలని లింకు పెట్టొద్దని పర్యవేక్షణ చేయాలని తెలిపారు.